teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు ...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 293 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 5 మార్చి 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## ఈనెల 6న కేబినెట్ మీటింగ్

బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం



02




## మామునూరు ఎయిర్‌పోర్టు వద్ద ఉద్రిక్తత



భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం కోసం నిరసన

నక్కలపల్లి రోడ్డు తీసేయద్దని అన్నదాతల డిమాండ్

తమకు రోడ్డు మార్గం చూపాలని ఆందోళన

మామునూరు ఎయిర్‌పోర్టు వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఎయిర్ పోర్ట్‌కు భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలని అన్నదాతలు మంగళవారం ఉదయం నిరసనకు దిగారు. నక్కలపల్లి రోడ్డు తీసేయవద్దని డిమాండ్ చేస్తున్నారు. తమకు రోడ్డు మార్గం చూపాలని ఆందోళనకు దిగారు రైతులు. ఆందోళనలో భారీగా మహిళలు పాల్గొన్నారు.

వరంగల్, మార్చి 04 (తీన్మార్ న్యూస్): సమాచారం అందిన వెంటనే మామూనూరు ఎయిర్‌పోర్టు వద్దకు భారీగా పోలీసులు మోహరించారు. మామునూరు ఎయిర్‌పోర్టు రావడం సంతోషకరమే అయినా భూములు కోల్పోతున్న తమకు న్యాయం చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. మాములూరుకు సమీపంలో ఉన్న గవిచర్ల క్రాస్ రోడ్డు మీదుగా నక్కలపల్లి, గుంటూరుపల్లి, నెక్కొండ వెళ్లే ప్రధాన రహదారి మొత్తం ఎయిర్-పోర్టులో కలిసిపోతుంది. రహదారి

మిగతా 2 లో





## ఉగాది నాటి నుంచి కొత్త రేషన్ కార్డులు

నమూనాను ఫైనల్ చేసిన సీఎం రేవంత్ రెడ్డి



## నేతలు చిత్తశుద్ధి నిరూపించుకోవాలని సవాల్

కాంగ్రెస్ నాయకులపై మరోసారి విరుచుకుపడ్డ కేటీఆర్



02

ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల కేసు

## సుప్రీం కోర్టులో విచారణ

స్పీకర్ పై సుప్రీం ఆగ్రహం వ్యక్తం

రాష్ట్ర ప్రభుత్వం, ఈసీ, హైకోర్ట్ రిజిస్ట్రార్ లకు నోటీసులు జారీ

మార్చి 22 లోపు సమాధానం ఇవ్వాలని ఆదేశాలు

## పాలకులను ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికి ఉంది

ప్రశ్నించడానికి ప్రత్యేక అనుమతులు అవసరం లేదు

కేంద్రం కొందరు వ్యక్తుల నిర్ణయాలకే పని చేస్తుంది.. మారాలి

తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్



02



02

అసెంబ్లీలో అడిగిన ప్రశ్నల సమాధానాలకు

## ఆదేశించాలి

స్పీకర్ గడ్డం ప్రసాద్ కు ఎమ్మెల్యే హరీశ్ రావు లేఖ

## మేడారం జాతర, గోదావరి పుష్కరాలకు ప్రణాళికలు సిద్ధం చేయాలి

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కొండా సురేఖ



హైదరాబాద్, మార్చి 04 (తీన్మార్ న్యూస్): సమ్మక్క - సారలమ్మ జాతర, గోదావరి పుష్కరాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు దేవాదాయ శాఖ అధికారులు ఇప్పటినుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని

మిగతా 2 లో



## కొత్త రేషన్ కార్డుల జారీలో అవసరమైన కోటా పెంచాలి

కేంద్రానికి సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి

కేంద్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషితో భేటీ

హైదరాబాద్, మార్చి 04 (తీన్మార్ న్యూస్): కొత్త రేషన్ కార్డుల జారీ నేపథ్యంలో రాష్ట్రానికి అవసరమైన కోటా పెంచాలని సీఎం రేవంత్‌రెడ్డి కేంద్రాన్ని విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది. ఢిల్లీ

మిగతా 2 లో

## యాసంగి పంటలపై సర్కార్ కీలక ఆదేశాలు

నీటి నిర్వహణపై కలెక్టర్లకు సూచనలు

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలనపై సీఎస్ సమీక్షా

హైదరాబాద్, మార్చ్ 04 (తీన్మార్ న్యూస్): యాసంగి పంటలపై తెలంగాణ సర్కార్ కీలక ఆదేశాలు ఇచ్చింది. యాసంగి సీజన్ పంట సాగు, రెసిడెన్షియల్ పాఠశాలల పనితీరు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలనకు చేపట్టిన కార్యక్రమాలపై సీఎస్ శాంతి కుమారి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా యాసంగి పంటలకు నీటి నిర్వహణ సమర్ధవంతంగా జరిగేలా కలెక్టర్లు చాలా అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు



మిగతా 2 లో



02

## నేటి నుంచి ప్రారంభం కానున్న ఇంటర్ వార్షిక పరీక్షలు

పరీక్ష రాసే విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి విషెస్

## భయానక పరిస్థితుల్లో కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్

టన్నెల్‌లో పరిస్థితులను సమీక్షించిన ఫైర్ డీజీ



02



## మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులు కేటాయింపు

ఈ మేరకు జీవో జారీ చేసిన రాష్ట్ర సర్కార్

తెలంగాణ బ్యూరో, మార్చి 04 (తీన్మార్ న్యూస్): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం

మిగతా 2 లో

## టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు కీలక నిర్ణయం

ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులకు లేఖ

ఇతర రాష్ట్రాల నుండి వచ్చే భక్తుల కోసం ప్రత్యేక యోచన

తెలంగాణ బ్యూరో, మార్చి 04 (తీన్మార్ న్యూస్): టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే తిరుమల పవిత్రతకు భంగం వాటిల్లకుండా అన్ని చర్యలు చేపడుతున్న ఛైర్మన్, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు



మిగతా 2 లో

# స్వయం సహాయక సంఘాల ద్వారా పెట్రోల్ బంకుల నిర్వహణ

**మారుమూల గ్రామాలలో ప్రతి ఇంటికి త్రాగునీరు అందాలి**

**గ్రామాల్లో ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలి**

**సదరం శిబిరాల్లో అన్ని సదుపాయాలు కల్పించాలి**

**పెండింగ్ ధరణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి**

**అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మార్చి 04 (తీన్మార్ న్యూస్): జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మంగళవారం ఐ డి ఓ సి కార్యాలయం నుండి జిల్లాలోని ఆర్డీవోలు, జడ్పీ సీఈవో, తాసిల్దార్లు, నీటిపారుదల శాఖ అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు మరియు ఏటీఎం లతో స్వయం సహాయక బృందాల ద్వారా పెట్రోల్ బంకు నిర్వహణ, యు డి ఐ డి సదరం, పెండింగ్ ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు, వేసవి ముందస్తు జాగ్రత్తలు , పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిశీలన మరియు త్రాగునీటి సమస్యలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మాట్లాడుతూ మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని మరియు వారికి ఆర్థిక భరోసా కల్పించేందుకు బ్యాంకు ద్వారా రుణాలు ఇచ్చి ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తుందన్నారు. ఇందులో భాగంగా జిల్లాలోని స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో మహిళలు పెట్రోల్ బంకులు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తుందన్నారు. ఈ పెట్రోల్ బంక్ స్థాపన కొరకు జిల్లాలో రహదారి పక్కన 10 కుంటల ప్రభుత్వ స్థలాన్ని గుర్తించవలసిందిగా అధికారులను ఆదేశించారు. సదరం శిబిరాలలో వైకల్య నిర్ధారణ కోసం వచ్చేవారికి అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. సదరం సేవలను సులభతరం చేస్తూ ఇటీవల కొత్తగా యూనిక్ డిజేబులిటీ ఐడి ( యు డి ఐ డి ) పోర్టల్ ప్రవేశపెట్టిన నేపథ్యంలో సదరం సర్టిఫికెట్ల కోసం ఇకనుండి యు డి ఐ డి పోర్టల్ ద్వారానే దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. దరఖాస్తుదారులు సదరం శిబిరానికి ఎప్పుడు హాజరు కావాలనేది ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం అందుతుందని ఆయన తెలిపారు. దరఖాస్తు సమయంలో అక్షర దోషాలు, ఇతర తప్పులు కు ఆస్కారం లేకుండా మీసేవ నిర్వాహకులకు శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఇప్పటివరకు ఐదు రకాల కేటగిరీల దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండేదని కొత్తగా రూపొందించిన యు డి ఐ డి పోర్టల్లో 21 రకాల కేటగిరీలను చేర్చారని కలెక్టర్ వెల్లడించారు. సదరం సర్టిఫికెట్లను స్మార్ట్ కార్డు రూపంలో పోస్టల్ శాఖ ద్వారా ఇంటికి పంపిస్తారని ఆయన తెలిపారు. రానున్న వేసవి కాలంలో ఎండల తీవ్రత మరియు వడగాలను అధికంగా నమోదు అయ్యే అవకాశం ఉన్నందున త్రాగునీటి ఎద్దడి రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మారుమూల గ్రామాల్లోని ప్రతి ఇంటికి త్రాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని, నీటి సరఫరా లో తలెత్తే సమస్యలను త్వరితగతిన పరిష్కరించి అంతరాయం లేకుండా నీటి సరఫరా అందించాలన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలు నిర్మించేలా ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. శిథిలావస్థలో ఉన్న పాఠశాలలను గుర్తించి నివేదికలను త్వరితగతిన అందించాలని అధికారులను ఆదేశించారు. శిథిలావస్థలో ఉన్న తరగతి గదులను కూల్చి వేసవి సెలవులు నాటికి పనులు ప్రారంభించి సెలవులు అనంతరం పాఠశాలల ప్రారంభం నాటికి నూతన భవనాలను నిర్మిస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలో సీడ్ బ్యాంక్ లను నిర్వహించాలని, విద్యార్థులకు విత్తనాల సేకరణ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఇప్ప,కరక్కాయ ముష్టి, సుబాబులు ఏ పాఠశాలలో అధికంగా విత్తనాలను సేకరిస్తారో వారికి ప్రోత్సాహక బహుమతులు ఉంటాయని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ధరణి మాడ్యూల్ లో ఉన్న దరఖాస్తుల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో పరిశీలించి పెండింగ్ లో లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అన్ని దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని, పెండింగ్ దరఖాస్తులు ఏ కారణం తోటి పరిష్కరించలేదో ఈ సమాచారాన్ని పోర్టల్ లో నమోదు చేయాలని ఆదేశించారు. పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతంగా పూర్తిచేయాలని కలెక్టర్ అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు, కలెక్టర్ విద్యా చందన, జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, ఆర్ ఎం ఓ రమేష్, మిషన్ భగీరథ ఈ ఈ లు నలిని, తిరుమలేష్, డి ఎల్ పి ఓ భద్రాచలం సుధీర్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ షర్ఫుద్దీన్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మార్చి 04 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మణుగూరు ప్రభుత్వాసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రిలో కలియ తిరుగుతూ జనరల్ వార్డు, ఇన్ పేషెంట్ వార్డ్, ల్యాబ్, స్కానింగ్, డయాలసిస్ యూనిట్ లను పరిశీలించి రోగులతో మాట్లాడారు. రోగులతో మాట్లాడుతూ వైద్య సరిగ్గా అందుతున్నాయా, మందులు ఇస్తున్నారా, వైద్యులు అందుబాటులో ఉంటున్నారా, ఎన్ని రోజుల నుండి ఆసుపత్రిలో ఉంటున్నారు లాంటి తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి పేదవారు వస్తారని, వారికి మెరుగైన సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని సదుపాయాలు కల్పిస్తున్నారని, వీటిని ప్రజలు ఉపయోగించుకునేలా చూడాలన్నారు. ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లి ఆర్థికంగా నష్టపోకుండా అవగాహన కల్పించాలని అన్నారు. ఆసుపత్రిలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన గైనకాలజిస్ట్ డాక్టర్ అజంతా తో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాల సంఖ్య పెరిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గర్భిణీలు తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు పోషక ఆహార గురించి అవగాహన కల్పించాలన్నారు.ఆసుపత్రిలో రానున్న వర్షాకాలంలో స్లాబ్ లీకేజ్ లేకుండా చేయవలసిన మరమత్తుల వివరాలను నివేదికలు సమర్పించాలని ఆసుపత్రి సూపర్డెంట్ ను ఆదేశించారు. ఆస్పత్రిలో బ్లడ్ స్టోరేజ్ ని అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలో డయాలసిస్ కోసం వచ్చే రోగులు అందరికీ సేవలు అందించాలని, డయాలసిస్ సేవల కోసం వచ్చే వారిని నిరీక్షించకుండా త్వరితగతిన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అనంతరం ఆసుపత్రి సిబ్బందితో ఆస్పత్రికి కావలసిన వసతులు మరియు ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలపై సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రక్త పరీక్ష కేంద్రం మరియు స్కానింగ్ కేంద్రంలో కావలసిన యంత్ర పరికరాల కోసం నివేదికలు సమర్పించాలని, వాటిని త్వరలోనే మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ పరిస్థితిలో కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపర్డెంట్ సునీల్, ఆర్ఎంవో గౌరీ ప్రసాద్, డ్యూటీ డాక్టర్లు మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## సిపిఐ నిరవధిక ఆందోళన.... కదులుతున్న అధికార యంత్రాంగం

**భూ బకాసురులను వదిలి పెట్టేదిలేదు.కె.విజయరాములు సిపిఐ జిల్లా కార్యదర్శి**



ఆత్మకూర్ మార్చ్ 04 తీన్మార్ న్యూస్:- ఆత్మకూరు మున్సిపాలిటీలో జరుగుతున్న భూ కబ్జాలకు తొత్తులుగా మారిన మున్సిపల్ కమిషనర్,టిపిఓ,సబ్ రిజిస్ట్రార్లను తక్షణమే సస్పెండ్ చేయాలని సిపిఐ జిల్లా నేత ఏ.భాస్కర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తాసిల్దార్ కార్యాలయం ముందు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక ఆందోళన ఆరు రోజు మంగళవారం కూడ కొనసాగింది. సిపిఐ నిరవధిక ఆందోళనకు జిల్లా అధికార యంత్రాంగం కదులుతుంది.జిల్లా కలెక్టర్ స్పందించి తక్షణం నిర్మాణం ఆపాలని కలెక్టర్ ఆదేశాల మేరకు బాబా కాలనీలో మాజీ ఎంపీపీ బంగారు శ్రీను రోడ్డుపై అక్రమంగా నిర్మిస్తున్న ప్రదేశానికి మున్సిపల్ అధికారులు వెళ్లి అక్రమ కట్టడా నిర్మాణాన్ని ఆపి జిల్లా కలెక్టర్ కి అక్కడి ఫోటోలు పంపారు.అధికారులు వెళ్లిపోయిన తర్వాత అక్రమ నిర్మాణ పనులు మళ్లీ కొనసాగడం కోసం మెరుపు.ఈసందర్భంగా సిపిఐ జిల్లా నేత ఏ. భాస్కర్ మాట్లాడుతూ పట్టణంలోని బాబా కాలనీకి అడ్డంగా నిర్మిస్తున్న టీఎన్జీవో బిల్డింగ్ పక్కల గల 20 ఫీట్ల రోడ్డు కబ్జాకు కారకులైన బంగారు శ్రీనివాసులకు సహకరిస్తున్న ఆత్మకూర్ మున్సిపల్ కమిషనర్,టి పి ఓ.సబ్ రిజిస్టర్ వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. పట్టణంలో అనేక వెంచర్ల లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా 10% భూములను మాజీ చైర్మన్,వైస్ చైర్మన్ మరియు కొంతమంది సిండికేట్ గా అవతారం ఎత్తి కబ్జాలకు పాల్పడ్డారని అందుకు కారకులైన వారిపై చట్టరీత్యా చర్య తీసుకోవాలని ప్రజా ఉద్యమం జరుగుతుందని ఈ కబ్జాలపై ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి నిజా నిజాలు తేల్చాలని డిమాండ్ చేశారు.సిపిఐ జిల్లా కార్యదర్శి కె.విజయరాములు మాట్లాడుతూ కబ్జాదారులు ఎంతటి వారినైనా ఎన్ని రోజులైనా ప్రజా క్షేత్రంలో దోషులుగా నిలబెట్టుతామని అంతవరకు వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కె. విజయ రాములు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు శ్రీహరి , ఏఐటియుసి జిల్లా కార్యదర్శి మోష, ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా కార్యదర్శి గీతమ్మ ,సౌలు, లక్ష్మీనారాయణ, కుమార్, శేఖర్, వినోద్, పాల్గొన్నారు.

## విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మార్చి 04 (తీన్మార్ న్యూస్): నేటి నుండి ప్రారంభం కానున్న ఇంటర్ పబ్లిక్ పరీక్షలను ప్రశాంతమైన వాతావరణంలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు పరీక్ష కేంద్రాల వద్దకు సకాలంలో చేరుకోవాలని సూచించారు. జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరంలో 9255 మంది విద్యార్థులు మరియు రెండవ సంవత్సరంలో 10003 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో మొత్తం 36 పరీక్ష కేంద్రాల లో పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని, ఈ సంవత్సరం కొత్తగా ఎస్ ఆర్ డిగ్రీ కళాశాల కొత్తగూడెంలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు గాను చీఫ్ సూపర్డెంట్ అధికారులు 36 మంది అడిషనల్ చీఫ్ సూపర్డెంట్లు 13 మంది, డిపార్ట్మెంట్ అధికారులు 36 మంది, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు మూడు, కస్టోడియన్ అధికారులు 5 గురు, ఇన్విజిలేటర్లు 550 మంది మరియు 2 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు వైద్య సహాయం అందించడానికి గాను 72 మంది ఏఎన్ఎం లను నియమించినట్లు కలెక్టర్ తెలిపారు.విద్యార్థినీ విద్యార్థులు ఎలాంటి ఒత్తిళ్లకు గురి కాకుండా ఆత్మవిశ్వాసంతో, ప్రశాంతంగా పరీక్షలు రాయాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

## చురుకైన పద్ధతిలో పరీక్షలకు సిద్ధం కావాలి

**పరీక్షల సన్నద్ధతకు తెలివిగా వ్యవహరించాలి**

**లక్ష్యాన్ని ఎంచుకొని అందుకు అనుగుణంగా చదవాలి**

**ఆరోగ్యాన్ని అత్యంత జాగ్రత్తగా కాపాడుకోవాలి**

**పదిలో వంద శాతం ఫలితాలు సాధించాలి**

**తన స్వీయ అనుభవంతో విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని మేల్కొలుపు**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ జిల్లా, మార్చి 04 (తీన్మార్ న్యూస్): మంగళవారం, జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గంలోని బాషారత్ ఫంక్షన్ హాల్ లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపేందుకు గాను చేపట్టిన వినూత్న కార్యక్రమమైనా విజయోస్తులో భాగంగా మండల స్థాయి ప్రేరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొనగా, అధికారులు పూలమొక్కలు అందించారు. విద్యార్థులు కలెక్టర్ ను ఘనంగా స్వాగతించారు. అనంతరం సరస్వతి దేవి చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పది పరీక్షలకు మరో 15 రోజుల సమయం మాత్రమే ఉన్నందున ప్రాధాన్యత కలిగిన అంశాలపై పట్టు సాధించే దిశగా నిరంతర సాధన చేయాలన్నారు. ప్రతి విద్యార్థి కనీసం ఆరున్నర గంటలు నిద్రపోవాలని, అప్పుడే మెదడు పని తీరు మెరుగ్గా పనిచేస్తుందని, చదివినవి గుర్తుంటాయన్నారు. సమయానికి తగ్గట్లుగా ఆహారం తీసుకోవాలని, సురక్షిత తాగునీరు సేవించాలని, ప్రతి రోజూ రివిజన్ చేసి పరీక్షలకు సన్నద్ధం కావాలని, చేతిరాత ద్వారా ప్రదర్శన నైపుణ్యాలను అలవర్చుకోవాలన్నారు. రానున్న ప్రీ-ఫైనల్ పరీక్షలు ఎంతో కీలకమని, ఆ పరీక్షలను సమయానుగుణంగా రాయాలని, ఇచ్చిన 3 గంటల్లో మూడు సెక్షన్ ల వారీగా ప్రశ్నలకు సమాధానాలు రాయాలని, బిట్ పేపర్ కూడా పూర్తిచేయాలన్నారు. విజయోస్తు గణితం స్మార్ట్ లెర్నింగ్ మెటీరియల్ లోని అన్ని అంశాలను క్షుణ్ణంగా సాధన చేయాలని, ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని, చురుకైన పద్ధతిలో పరీక్షలకు సిద్ధం కావాలని, తెలివిగా వ్యవహరించాలని, వెనుకంజలో ఉన్న సబ్జెక్టులపై ఎక్కువ దృష్టి సారించాలని, భయాన్ని వీడాలని, ఉన్న ఈ తక్కువ సమయాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వృథా చేయరాదని, వంద శాతం ఫలితాలు సాధించాలని, లక్ష్యాన్ని నిర్దేశించుకొని అందుకు అనుగుణంగా చదవాలని, అందరికీ వార్షిక పరీక్షల శుభాకాంక్షలు తెలియజేశారు. పరీక్షల భయాన్ని విద్యార్థుల్లో నుంచి తొలగించే విధంగా కౌన్సెల్లింగ్ కోసం ఉపాధ్యాయులను నియమించాలని, వారికి ఈ కౌన్సిలింగ్ ద్వారా ఉత్ప్రేరణ కలిగించాలని, ఏదైనా సబ్జెక్టులో వెనుకంజలో ఉండే విద్యార్థులను దత్తత తీసుకొని, అటువంటి వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, చదివించాలని, అందుకు తగిన ప్రణాళిక కార్యాచరణను తయారు చేయాలని ఉపాధ్యాయులకు, అధికారులకు సూచించారు. అదే విధంగా తన(కలెక్టర్) నాన్నకు తొమ్మిదో తరగతి చదువుతున్న సమయంలో మధ్యలోనే (అక్టోబర్) వేరే ఊరికి బదిలీ అవ్వడం వల్ల వేరే ఊరి బడిలో నేరుగా పదవ తరగతిలోకి అడుగుపెట్టినందున, ఎక్కువ సమయం లేనందున గత సంవత్సరాల పేపర్ లను నిత్యం రివిజన్ చేశానని, గణితంలోని అత్యంత ముఖ్యమైన అంశాలను సాధన చేశానని, తద్వారా 600కి 530 మార్కులు వచ్చాయని తన స్వీయ అనుభవాన్ని విద్యార్థులకు పాఠాలుగా వివరించి, వారిలో ఉత్తేజాన్ని కలిగించి, మరింతగా ప్రోత్సహించారు. అంతకుముందు విద్యార్థులతో మమేకమై గణితంలోని పలు అంశాలపై ప్రశ్నలు అడిగారు. అందుకు గాను విద్యార్థులు సమాధానమిస్తూ.. గణితంలో గల గ్రాఫ్స్, మెన్సూరేషన్, పాలినామియల్స్, స్టాటిస్టిక్స్, సెట్స్, తదితర అంశాల గురించి కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రమేష్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ రాములు, ఏఎంఓ శ్రీనివాస్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## 2025-నీట్ పరీక్ష నిర్వహణకు పరీక్ష కేంద్రాల పరిశీలన

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ జిల్లా, మార్చి 04 (తీన్మార్ న్యూస్): మే 4న జరగనున్న జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష నీట్-2025 పరీక్ష నిర్వహణకు పరీక్ష కేంద్రాల ఎంపిక కోసం మంగళవారం జిల్లా కేంద్రంలో గల గీతాంజలి పబ్లిక్ పాఠశాల, సెయింట్ మేరీస్ పాఠశాల, క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలను డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఏఎస్పీ పండరి చేతన్ నితిన్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, పరిశీలించారు. జిల్లా నుంచి (850) మంది విద్యార్థులు ఈ నీట్ పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. నీట్ పరీక్ష నిర్వహణ కోసం పరీక్ష కేంద్రాల ఎంపికకు నియమనిబంధనల ప్రకారం అందులో ఉండాల్సిన మౌలిక వసతుల గురించి ఆరా తీశారు. విద్యార్థులు ఎటువంటి ఇబ్బందీ లేకుండా పరీక్ష రాసేందుకు వీలుగా బెంచీలు, కుర్చీలు, తాగునీరు, మూత్రశాలలు, సీసీ కెమెరాల పనితీరు, తరగతి గదులు, లైటింగ్, ఫ్యాన్లు, భద్రత దృష్ట్యా ప్రహరీ గోడ, విద్యుత్ సరఫరా, తదితరాల వంటి సౌకర్యాలను పర్యవేక్షించి, సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట డీఈఓ రమేష్, జీసీడీఓ గౌసియా బేగం, నీట్ జిల్లా కో-ఆర్డినేటర్ శిల్పా, సీఐ ప్రభాకర్ రెడ్డి, ఇతర పోలీసు అధికారులు, సంబంధిత జిల్లా అధికారులు, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ వాత్సల్య పథకానికి ఎంపికను పూర్తి చేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



హనుమకొండ జిల్లా, మార్చి 04 (తీన్మార్ న్యూస్): మిషన్ వాత్సల్య పథకానికి అర్హులైన వారి జాబితాను సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మిషన్ వాత్సల్య పథకం అర్హుల ఎంపిక పై జిల్లాస్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. మిషన్ వాత్సల్య పథకానికి జిల్లాలో ఎంతమంది ఎంపికయ్యారని, ఎన్ని దరఖాస్తులు ఇప్పటి వరకు వచ్చాయనే, తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎంపికకు సంబంధించిన విధివిధానాలపై అధికారులతో కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ మిషన్ వాత్సల్య పథకానికి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారిని గుర్తించి ఈ పథకానికి ఎంపిక చేయాలన్నారు. ఈ పథకానికి తల్లితండ్రులు లేని బాలబాలికలకు మొదటి ప్రాముఖ్యతను ఇవ్వాలన్నారు. అర్హుల ఎంపిక ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి,బాల రక్షా భవన్ జిల్లా కో ఆర్డినేటర్ సిహెచ్ అవంతి, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఇన్చార్జి ఆఫీసర్ ఎస్ ప్రవీణ్ కుమార్, సిడబ్ల్యూసి మెంబర్ డాక్టర్ పరికి సుధాకర్, ఎఫ్ఎంఎంఎస్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎర్ర శ్రీకాంత్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం మౌనిక, శిశు గృహ ఇన్చార్జి మేనేజర్ ఏ మాధవి, సోషల్ వర్కర్లు ఎం శ్రీనివాసులు,జి సునీత,ఎస్ చైతన్య,ఓఆర్డబ్ల్యూ పి విజయ్ కుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సమానత్వంతోనే సమాజ పురోగతి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య




హనుమకొండ జిల్లా, మార్చి 04 (తీన్మార్ న్యూస్): ఎలాంటి అవాంతరాలు లేకుండా స్త్రీ, పురుష సమానత్వంతోనే సమాజం పురోగతిని సాధిస్తుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ సుబేదారిలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియంలో కళాశాల మహిళా విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నేపథ్యంలో యాక్సిలరేట్ యాక్షన్ అనే అంశం పై సమావేశాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ముఖ్యఅతిథిగా హాజరై అతిథులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ గతంలో బాలబాలికల నిష్పత్తితో పాటు విద్యలోనూ వ్యత్యాసం ఉండేదని, కానీ అది నేడు తగ్గిపోతూ వస్తుందన్నారు. సమాజంలో వివిధ అవకాశాలను పొందేందుకు మహిళలకు సమాన హక్కులు రాజ్యాంగంలో కల్పించబడ్డాయన్నారు. మహిళలకు ఉన్నత విద్యను అభ్యసించే హక్కును రాజ్యాంగం కల్పించిందన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. బాలికలు విద్యా, ఉద్యోగ, ఇతర రంగాలలో సమాన అవకాశాలను సాధించాలన్నారు. స్త్రీ,పురుష సమానత్వం సాధించినప్పుడే సమాజం పురోగమిస్తుందన్నారు.

మహిళా సాధికారతను సాధించాలని ఆకాంక్షించారు. విద్యా, ఉద్యోగం, ఇలా ఏ రంగంలోనైనా మహిళలు అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. విభిన్న రంగాలలో మహిళలు రాణిస్తున్నారని, ఎంచుకున్న లక్ష్యం కోసం కష్టపడాలన్నారు. ఎంచుకున్న లక్ష్యం కోసం కష్టపడి సాధించి నిరూపించుకోవాలన్నారు. స్త్రీ పురుషులు సమానం అనే భావన సమాజంలో నెలకొనాలన్నారు. ఈ సందర్భంగా ముందస్తు మహిళా దినోత్సవ శుభాకాంక్షలను జిల్లా కలెక్టర్ తెలియజేశారు. అతిథిగా హాజరైన కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం మాట్లాడుతూ భిన్న రంగాలలో మహిళలు రాణిస్తూ తమ ప్రతిభను చాటుతున్నారని అన్నారు. సమాజంలో మహిళలు అనేక విధాలుగా హింసలను, అవమానాలను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. నేటి అభివృద్ధి చెందిన సమాజంలోనూ అలాంటి పరిస్థితులు పోయి మహిళలకు సమున్నత స్థానం కల్పించాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను సమాజంలోని బాలికలను, మహిళలను గౌరవించే విధంగా పెంచాలన్నారు. ఎలాంటి అంతరాలు లేకుండా బాలబాలికలను తల్లిదండ్రులు సమానంగా పెంచాలని అన్నారు. నేడు సమాజంలో బాలికలు ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారని, విదేశాల్లోనూ విద్య, ఉద్యోగ రంగాల్లో రాణిస్తున్నారని పేర్కొన్నారు. విభిన్న రంగాలలో మహిళల మరింతగా రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మాట్లాడుతూ సమాజంలోని మహిళలను గౌరవించాలని అన్నారు. విభిన్న రంగాలలో మహిళలు రాణించినప్పుడే సమాజం ఎదుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి మాట్లాడుతూ




సమాజంలో బాలబాలికలకు సమాన గౌరవం ఉండాలన్నారు. బాల బాలికలను సమానంగా తల్లిదండ్రులు పెంచాలన్నారు. భావి జీవితం కోసం ఒక ప్రణాళికతో లక్ష్యం కోసం బాలికలు బాగా చదవాలన్నారు. బాలికలు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలన్నారు. సమయాన్ని వృథా చేయకుండా భవిష్యత్తు కోసం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాకతీయ యూనివర్సిటీ ఈసీ మెంబర్ డాక్టర్ కె.అనితా రెడ్డి మాట్లాడుతూ విభిన్న రంగాల్లో మహిళలు సాధికారతను సాధిస్తున్నారని అన్నారు. ఎంచుకున్న ఏ రంగంలోనైనా ముందుకెళ్లాలన్నారు. ఎంచుకున్న లక్ష్యాన్ని మహిళలు సాధించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, తదితరులను మహిళా అధ్యాపకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఉమెన్స్ సెల్ డైరెక్టర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీలత, అసిస్టెంట్ ప్రొఫెసర్లు శ్రీధర్ కుమార్ లోథ్, తిరునహరి శేషు, మహిళా అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిపై అవగాహన అవసరం

**బొత్తలపాలెంలో జాతీయ క్షయ నివారణ కార్యక్రమం నిర్వహణ**

**మండల ప్రజలు క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి : డా. నాగిని**




సూర్యాపేట, మార్చి 04 (తీన్మార్ న్యూస్): పాలకీడు మండలం ప్రజలు మండలంలో క్షయ వ్యాధి నివారణపై నిర్వహించే క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారిణి నాగిని అన్నారు. నిక్షయ శివిర్ 100 రోజుల కార్యక్రమంను (క్షయ వ్యాధి రహిత భారత దేశం కోసం) మండలంలో మంగళవారం బొత్తలపాలెం గ్రామపంచాయితీ వద్ద ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో క్షయ వ్యాధి లక్షణాలు ఉన్నవారు, వారి కుటుంబ సభ్యులకు, దగ్గు, దగ్గితే రక్తం పడటం, రాత్రి పూట జ్వరం తో కూడిన చెమటలు పట్టడం, ఆయాసం, ఆకలి లేక పోవడం, బరువు తగ్గడం, నీరసం వంటి లక్షణాలు వున్న ప్రతి ఒక్కరూ క్యాంప్ లో పరీక్షలు చేయించుకోవాలి అని పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి. నాగిని తెలిపారు. తెమడ పరీక్షలు,చేస్ట్ ఎక్స్- రే లు, రక్త పోటు, మధుమేహం పరీక్షలు నిర్వహించారు. 05-03-2025 రోజు గుడు గుంట్లపాలెం ,
06-03-2025 రోజు పాలకవీడు,
07-03-2025 రోజు కల్మేట్ తండ,
08-03-2025 రోజు మీగడం పాడు తండ లో క్యాంప్ వున్నదని తెలిపారు. లక్షణాలతో వున్న వారు పరీక్షలు చేయించుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సల్వాది శ్రీనివాస్, హెల్త్ సూపర్వైజర్ దైద వెంకటేశ్వర్లు, ఎంఎల్ హెచ్ పి. జి. దివ్య, పి.రమ్య, డాక్టర్. టిబి కోఆర్డినేటర్ బి.ప్రసాద్, హెల్త్ అసిస్టెంట్ జి.ఎం. నరసయ్య, కె.మమత ఎస్ టి ఎస్, ఎం.కిరణ్ ఎస్ టి ఎస్, ఆర్.నాగేంద్రమ్మ ఏఎన్ఎం, పంచాయతీ కార్యదర్శి వి.బాబు, ఆశ వర్కర్లు పి.జ్యోతి, పి.లలిత, జి.సునీత, జి.మరియమ్మ, వి.నాగమణి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి కాల్వలను పట్టించుకోని కాంగ్రెస్ సర్కారు

**ఏనుకుంట రిజర్వాయర్ ఆయకట్టులో ఎండుతున్న పంటలు.**

**కాల్వలలో నీరు పారితే తీరనున్న నీటి సమస్య.**

**అప్పులు చేసి పంటలు సాగు చేసినా చేతికిదక్కని పరిస్థితి.**

**నీళ్లు లేక ఎండిన పంటలను పశువులకు మేతగా వదిలివేత.**

**సాగు నీళ్లివ్వాలని జిల్లా ఇరిగేషన్ కార్యాలయం ముట్టడించి నిరసనలు దీక్షలు చేపడతాం.**

**స్థానికంగా రైతులకు సాగునీటి అందించకుండా వందల టీఎంసీలు తరలింపు.**

**వెంటనే స్థానిక ఎమ్మెల్యే ఆయకట్టుకు నిధులు మంజూరు చేయాలి.**

**జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జబ్బార్.**





దేవరకద్ర ప్రతినిధి,మార్చ్04(తీన్మార్ న్యూస్) : చుట్టూ నీళ్లు ఉన్నా చుక్క నీరు దొరకని ఏడారి ఈ భూమి చేసిన ప్రభుత్వాలు.తలాపున పారుతుంది. కాల్వలో నీళ్లు లేక ఎండుతున్న పంటలు రాజీవ్ బీమా ఎత్తిపోతల పథకం లిఫ్టు-2 ఏనుకుంట రిజర్వాయర్ బ్రాంచ్ కెనాల్ ఆయకట్టు సాగునీటి కాలువలను వాటి సమస్యలను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం 100 ఎకరాలలో రైతుల పంటలు ఎండిపోతుంటే ఇక్కడ ఉన్న రైతులకు సాగునీటి అందించకుండా వందల టీఎంసీలు నీటిని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జబ్బార్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వనపర్తి జిల్లా మదనాపురం మండలం పరిధిలోని జిల్లా సిపిఎం పార్టీ బృందం ఆధ్వర్యంలో తీర్మాలయాపల్లి,అజ్జకొల్లు గ్రామ రైతులతో కలిసి సాగునీటి సమస్యలు తెలుసుకొని మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల చిన్నచూపు చూస్తూ సాగునీటి సమస్యలను పట్టించుకోవడంలేదని ఆరోపించారు.పంటలు ఎండిపోతుంటే వాటర్ ట్యాంకులకు 1500 నుంచి 2000 వరకు ఖర్చు చేసి అష్ట కష్టాలు పడి పడించుకుంటున్నారని,దింతో ఎండాకాలం కావడంతో పంటలు ఎండిపోతున్నాయని వెంటనే రైతులను ఆదుకొని నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.దాదాపుగా కాలువలో 10 కిలోమీటర్ల పొడవునా పూర్తిగా కంప చెట్లు జమ్ము సిల్టు పిచ్చి మొక్కలు చెత్తచెదారం పూర్తిగా పూడికతో మూసుకో పోయిందని ఏ ఒక్క కాంగ్రెస్ పార్టీ నాయకులకు కనిపించట్లేదని మండిపడ్డారు. ఏనుకుంట రిజర్వాయర్ భీమా పేస్ట్-2 పరిధిలోని అధికారులు ఎస్సీ,ఈ ఈ,ఏఈ మరియు స్థానిక ఎమ్మెల్యే జిఎంఆర్ కు కాలువ సమస్యల పట్ల సిపిఎం పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని కోరారు.గత పది సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని, ప్రస్తుతం అధికారుల ఉన్న కాంగ్రెస్ పార్టీ రైతులను సాగునీటి ప్రాజెక్టులను పట్టించుకోకుండా పూర్తిగా విఫలమైందని హెచ్చరించారు.అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం గ్రామాలలో ఎక్కడ సమస్య అక్కడనే తిష్ట వేసిందని ఆరోపణలు చేశారు.తక్షణమే వారం లోపు సాగునీటి సమస్యలను పరిష్కరించాలని లేనిచో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున జిల్లా ఉన్నతాధికారుల ఇరిగేషన్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు.కాబట్టి వెంటనే స్థానిక ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆయకట్టు కాల్వ సమస్యలను సందర్శించి నిధులు మంజూరు చేయాలని జిల్లా సిపిఎం పార్టీ తరపున విజ్ఞప్తి చేస్తున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ కార్యవర్గ సభ్యులు జిఎస్ గోపి,సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వెంకట్ రాములు మరియు సిపిఎం పార్టీ వెంకటేశు, చెన్నయ్య,చిరంజీవి పాల్గొన్నారు.

# అడుగంటిన కాలువలు - వట్టిపోతున్న బోర్లు

**మసకబారిన కరువు మళ్లీ దర్శనమిస్తుంటే అన్నదాత ఆందోళన**

**మండలంలో కమ్ముకుంటున్న కరువు చాయలు.**

**రైతుల పరిస్థితి అధ్వానంగా**

**సర్కారు సాయం కోసం ఎదురుచూపులు.**

**జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జబ్బార్.**



దేవరకద్ర ప్రతినిధి,మార్చ్04(తీన్మార్ న్యూస్) పదిహేనేళ్ల క్రితం మసకబారిన కరువు మళ్లీ దర్శనమిస్తూ అన్నదాతను ఆందోళనకు గురిచేస్తోందని,వేసవి మొదలు కాక ముందే ఎండలు క్రమంగా ముదురుతున్నాయని,భూగర్భజలాలు అడుగంటుతు ఎక్కువ శాతం ఎనుగుంట రిజర్వాయర్ బీమా పేస్టు-2 ఆయకట్టు నమ్ముకొని సాగు చేస్తున్న రైతులు,కాలువల ద్వారా సరిగ్గా నీరందించలేకపోవడంతో వరి చేలు ఎండుముఖం పడుతు ఆరుగాలం శ్రమంతా వృథా అవ్వడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జబ్బార్ కోరారు.వనపర్తి జిల్లా మదనాపురం మండలం వడ్డె వాటా,తీర్మాలయాపల్లి,అజ్జకొల్లు గ్రామాలకు చెందిన రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని జిల్లా సిపిఎం పార్టీ బృందం ఆధ్వర్యంలో రైతుల పంట కాలువలను పొలాలను సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రైతులు వేలాది రుపాయలు పెట్టుబడిగా పెట్టి,కష్టపడి పంటను సాగుచేస్తే చేతికి వచ్చే సమయానికి పంటలు ఎండిపోతుండడంతో రైతులు బోరున విలపిస్తున్నారని ఆరోపించారు.పంటలకు నీరిచ్చి తమను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని జిల్లా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు.కాల్వ ద్వారా నీరును చూసి గంపెడు ఆశతో రైతులు వరి పంటను సాగు చేసుకున్నారని తెలిపారు.కానీ అది చేతికి వచ్చే సమయానికి సాగునీరు అందక ఎకరాల కొద్ది పంట పొలాలు ఎండిపోతున్నాయని హెచ్చరించారు.దీంతో పంటంతా పశువులకు మేతగా అవుతుందని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు జిఎస్ గోపి, వెంకట్ రాములు, వెంకటేశు, చిరంజీవి, చెన్నయ్య పాల్గొన్నారు.

## గెజిటెడ్ అధికారుల అసోసియేషన్ ఆద్వర్యంలో మహిళ దినోత్సవ వేడుకలు

**మెడికల్ క్యాంపు ప్రారంభించనున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



వరంగల్ జిల్లా, మార్చి 04 (తీన్మార్ న్యూస్): అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుటకు జిల్లా కలెక్టర్ ఆమోదంతో వరంగల్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణం లో మహిళ ఉద్యోగులకు హెల్త్ క్యాంపు నిర్వహించనున్నట్లు గెజిటెడ్ అధికారుల అసోసియేషన్ ప్రెసిడెంట్ రామ్ రెడ్డి, కార్యదర్శి ఫణి కుమార్ లు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. మంగళ వారం ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించనున్నందున వరంగల్ మరియు హనుమకొండ జిల్లాలకు చెందిన మహిళా అధికారులు ప్రతి ఒక్కరు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని వారి హెల్త్ చెకప్ చేయించుకోవాల్సిందిగా గెజిటెడ్ అధికారుల మహిళా విభాగం అధ్యక్షులు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ జిల్లా కోపరేటివ్ అధికారిని నీరజ సూచించారు. మహిళా దినోత్సవ వేడుకలను మార్చి 5 కి బదులు మార్చి 7 శుక్రవారం జరుపుకొనుటకు మార్పు చేయడమైందని ఇట్టి విషయాన్ని రెండు జిల్లాల మహిళ అధికారులు ఉద్యోగులు గమనించవలసిందిగా ఆ ప్రకటనలో పేర్కొనడమైనది.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి కాంగ్రెస్ అధ్యక్షులు



కన్నాయిగూడెం, మార్చి 04 (తీన్మార్ న్యూస్): మంగళవారం రోజున మంత్రివర్యులు సీతక్క ఆదేశాల మేరకు ములుగు డీసీసీ అధ్యక్షులు పైడకుల అశోక్ సూచననా మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి అప్సర్ పాషా మరియు మండల కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన కన్నాయిగూడెం అదే గ్రామానికి చెందిన వాసంపల్లి ఎల్లారి గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది కావున వెంటనే తెలుసుకున్న కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించి ఈరోజు వారి దిశాకర్మ కు హాజరై వారి కుటుంబాన్ని పరామర్శించి దిశా కర్మకి బియ్యం కూరగాయలు అందజేసి వారికి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తరపున ఘన నివాళులు అర్పించి వారు ఎటువంటి ప్రభుత్వ పథకాలలో అర్హులు అయిన వారికి అందేగా ప్రభుత్వం నుంచి చూస్తామని పూర్తి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ నాయకులు చిదరీ సుమన్, శ్రీధర్,మండల టౌన్ అధ్యక్షులు మంగళరాపు సత్యం,జిల్లా కిసాన్ కాంగ్రెస్ నాయకులు మాదాసు రాజేందర్, మాజీ ఎంపీటీసీ తడకల మధుకర్, వాసంపల్లి సారయ్య, అంబాలా సమ్మాయ్య,కంచర్ల ముత్తయ్య, వాసంపల్లి రాంబాబు పాల్గొన్నారు

## నేటి బాలలే రేపటి పౌరులు

**నా చెల్లెల్లు, తమ్ముళ్లు భవిష్యత్తు అధికారులు కావాలి**

**పదవ తరగతి విద్యార్థులకు పెన్నులు,ఫ్యాడ్స్ అందజేసిన జిల్లా అధ్యక్షులు**



వెంకటాపూర్, మార్చి 04 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్దలు పైడాకుల అశోక్ ల ఆదేశాల మేరకు యువ నాయకుడు ధనసరి సూర్య సూచనల మేరకు ఈరోజు వెంకటాపూర్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్స్ మరియు కంపాస్ బాక్సులు పెన్నులు మామిడిశెట్టి కోటి ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతూనే ఉన్నత ఉన్నత భవిష్యత్తు సీతక్క కూడా ప్రభుత్వ పాఠశాలలను చదువుతూ డాక్టర్ పిహెచ్డి పట్టా పొంది ఈరోజు రాష్ట్ర మంత్రిగా మనందరికీ సేవలు అందిస్తున్నారని విద్యార్థులు సీతక్క ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని కోటి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ నాయకులు యూత్ నాయకులు పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అటవీ శాఖ కార్యాలయంలో హస్తకలలపై శిక్షణ కార్యక్రమం




ములుగు జిల్లా, మార్చి 04 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా అటవీశాఖ కార్యాలయంలో ఎస్ %డ% టి సిరి వాలంటరి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా లోని మేదరి కులస్టులకు అటవీ శాఖ ఆధ్వర్యంలో చేతి వృత్తులపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో హోర్నమెంటల్ (బాంభో) సామాగ్రి ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం లభించే విధంగా వస్తువులు తయారు చేయడం పై మధ్యప్రదేశ్ కి చెందిన ఇద్దరు ట్రయినలర్లు ద్వారా 30 మంది ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ములుగు డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ పాల్గొని చేతివృత్తుల ద్వారా చేసే వస్తువులకు సమాజంలో విపరీతమైన ఆదరణ పెరిగిందని దీనిని మేదరకులస్తులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన తెలియజేశారు. దీనికోసం ప్రభుత్వం ద్వారా సహాయం చేయడం జరుగుతుందని, దీంతో చేతి వృత్తుల వారికి సమాజంలో గౌరవ మర్యాదలతో పాటు ఆదాయ వనరులు కూడా పెరుగుతాయని ఆయన తెలిపారు. నెలరోజుల పాటు శిక్షణ కార్యక్రమం ఇవ్వడంతో పాటు ఇక్కడ తయారు చేసిన వస్తువులను స్టాళ్ళ రూపంలో మార్కెట్లో అమ్మడం కోసం ప్రభుత్వం ద్వారా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ములుగు ఎఫ్ఆర్ఓ దోలి శంకర్,ఎఫ్బిఓ శ్యామ్ సుందర్,శివ కృష్ణ తో పాటు ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈనెల 6న కేబినెట్ మీటింగ్



హైదరాబాద్, మార్చి 04 (తీన్మార్ న్యూస్): బడ్జెట్ సమావేశాలు దగ్గర పడుతుండటంతో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకునే దిశగా అడుగులు వేస్తోంది. అందుకోసం ఈనెల 6న కేబినెట్ మీటింగ్ నిర్వహించనున్నారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం మధ్యాహ్నం 2 గంటలకు ఈ సమావేశం జరగనుంది. కాగా ఈ సమావేశంలో ముఖ్యంగా బీసీ రిజర్వేషన్ల బిల్లు, ఎస్సీ వర్గీకరణ అంశాలను చర్చించనున్నారు. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి పలువురు మంత్రులతో కలిసి ఢిల్లీ వెళ్ళి ప్రధాని మోడీతో రాష్ట్రంలోని పలు కీలక ప్రాజెక్టులపై చర్చించగా వాటిపై కేబినెట్ లో సీఎం చర్చించనున్నారు. అదే విధంగా మార్చి 8న మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు లబ్ది చేకూరేలా మరిన్ని కొత్త పథకాలు తీసుకు రానున్నట్టు సర్కార్ నిర్ణయం తీసుకుంది. ఆయా పథకాలపై కూడా ఈ బేటీలో చర్చించనున్నారు ప్రభుత్వ పెద్దలు. ఈనెల 2వ వారంలో ప్రవేశపెట్టనున్న బడ్జెట్ అంశాలు కూడా ఈ చర్చలో కీలకంగా ఉండనున్నాయని తెలుస్తోంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకు వస్తున్న బీసీ రిజర్వేషన్ల బిల్లుకు బడ్జెట్ సమావేశాల్లో ఆమోదముద్ర వేయనున్నారు. ఈ బిల్లుకు ఎలాగైనా పార్లమెంటులో చట్టబద్ధత కల్పించి రాష్ట్రంలో స్థానిక ఎన్నికలకు వెళ్లాలని సర్కార్ ధృడ నిశ్చయంతో ఉన్న విషయం తెలిసిందే.

# టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు కీలక నిర్ణయం

మొదటి పేజీ తరువాయి

మంగళవారం లేఖ వ్రాశారు.అసలు ఆ లేఖ ఏమిటి? చైర్మన్ లేఖ రాయడం వెనుక ఉన్న అంతరార్థం ఏమిటన్నది తెలుసుకుందాం. కలియుగ వైకుంఠం శ్రీ శ్రీనివాసుడు వెలసిన తిరుమల క్షేత్రానికి ప్రపంచ స్థాయిలో గుర్తింపు ఉంది. ఇంతటి గుర్తింపు గల తిరుమల క్షేత్రానికి దేశ, విదేశాల్లో భక్తులు ఉన్నారు. అందుకే తిరుమలకు రోజుకు వేల సంఖ్యలో భక్తులు తరలివస్తారు. ఆ వేంకటేశ్వర స్వామిని దర్శించి తన మొక్కులు చెల్లించుకుంటారు. తిరుమల లడ్డు ప్రసాదాన్ని భక్తులు ఎంతో పవిత్రంగా భావిస్తారు. అయితే తిరుమలకు రాలేని భక్తుల కోసం తిరుమలకు అనుసంధాన ఆలయాల్లో కూడా లడ్డు సౌకర్యాన్ని టీటీడీ కల్పించింది. అయితే ఇతర రాష్ట్రాల నుండి వచ్చే భక్తుల కోసం టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. గోవిందా అంటూ నామస్మరణ సాగిస్తే చాలు, శ్రీ వేంకటేశ్వర స్వామి అనుగ్రహం కలుగుతుందని భక్తుల విశ్వాసం. పలు రాష్ట్రాలలో ఇప్పటికే తిరుమల శ్రీవారి ఆలయాలు వెలసి ఉన్నాయి. ప్రతిసారీ తిరుమలకు రాలేని భక్తులు, ఆ ఆలయాలను దర్శించి శ్రీ శ్రీనివాసుడి ఆశీస్సులు అందుకుంటారు. అందుకే అలాంటి భక్తులను దృష్టిలో ఉంచుకొని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆ నిర్ణయంలో భాగంగా పలు రాష్ట్రాల సీఎం లకు లేఖ రాశారు. అన్ని రాష్ట్రాల రాజధానుల్లో శ్రీవారి ఆలయ నిర్మాణానికి ఉచితంగా స్థలం కేటాయించాలని సీఎంలను కోరారు. దేశంలోని అన్ని రాష్ట్రాల రాజధానుల్లో శ్రీవారి ఆలయం నిర్మాణానికి ఉచితంగా స్థలం కేటాయించాలని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు కోరారు. ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు లేఖ రాసినట్లు చైర్మన్ తెలిపారు. దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలే కాదని, దేవాలయాలు సమాజ అభివృద్ధికి దోహదపడతాయని లేఖలో పేర్కొన్నారు. దేశాభివృద్ధిలో టెంపుల్ టూరిజం ప్రత్యేక పాత్ర పోషిస్తుందని, ఆధ్యాత్మిక వైపు అందరూ అడుగులు వేస్తున్నారన్నారు. ప్రతి రాష్ట్ర రాజధానిలో వేంకటేశ్వరస్వామి ఆలయం ఉండాలని, దేశంలోని ప్రధాన ప్రాంతాల్లో కూడా శ్రీవారి ఆలయాలు ఉండాలని ఆకాంక్షించారు. కోట్ల మంది భక్తులు దేవాలయాలకు విరాళాలు ఇస్తున్నారని, వాటిని విద్య, వైద్యం సహా ఇతర సేవ కార్యక్రమాల కోసం ఖర్చు చేస్తున్నట్లు చైర్మన్ తెలిపారు. మన సంస్కృతి, వారసత్వ పరిరక్షణకు దేవాలయాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని ఆయన లేఖలో పేర్కొన్నారు.

# మేడారం జాతర, గోదావరి పుష్కరాలకు ప్రణాళికలు సిద్ధం చేయాలి



మొదటి పేజీ తరువాయి

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కొండా సురేఖ అధికారులకు సూచించారు. మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ప్రీ బడ్జెట్ సమావేశంలో భాగంగా దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖల సమావేశం నిర్వహించారు. వందల కోట్ల రూపాయలతో చేపడుతున్న పనులు భవిష్యత్తులోనూ ఉపయోగపడేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టాలంటే ఇప్పటినుంచే అధికారులు అందుకు సంబంధించిన కసరత్తు ప్రారంభించాలని తెలిపారు. రాష్ట్రంలో టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాలు ఉన్నందున దేశవ్యాప్తంగా పర్యాటకులను ఆకర్షించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో అర్బన్ పార్క్‌లను అభివృద్ధి చేయడం ద్వారా ఐటీ ఉద్యోగులు వారాంతాల్లో సేద తీరేందుకు ఉపయోగపడుతాయని తెలిపారు. టైగర్ రిజర్వ్ ప్రాంతాలు, అర్బన్ పార్కులు అభివృద్ధి చేసుకోవడం ద్వారా శాఖలకు ఆదాయం సమకూరుతుందని తెలిపారు. పురాతన దేవాలయాలను పునరుద్ధరించే పనులను ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ చేపట్టాలని సూచించారు. దేవాలయాల ద్వారా ప్రజల్లో భక్తి భావన పెరగడంతో పాటు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు చేయూతగా ఉంటుందని తెలిపారు. ప్రజల్లో భక్తి భావన పెంపొందితే క్రమశిక్షణకు అవకాశం ఉంటుందని డిప్యూటీ సీఎం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ఆరు ప్రధాన దేవాలయాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్‌ల రూపకల్పనపై మంత్రులు చర్చించారు. అటవీ హక్కు చట్టం ద్వారా గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇచ్చాం వారు సాగు చేసుకుంటున్న నేపథ్యంలో అటవీ శాఖతో సమన్వయం లేకపోవడం మూలంగా కొన్ని ఇబ్బందులు తలెత్తుతున్నట్టు గుర్తించాం. గిరిజన రైతుల ఇబ్బందులను పరిష్కరించేందుకు, వివిధ పంటల సాగుతో అటవీ విస్తీర్ణాన్ని పెంచుకోవడం, సోలార్ విద్యుత్ ద్వారా గిరిజన రైతులు పంపుసెట్ల వినియోగం వంటి కార్యక్రమాలపై చర్చించేందుకు కొద్దిరోజుల్లోనే అటవీ, గిరిజన, ఉద్యాన, వ్యవసాయ, ఇంధన శాఖల అధికారులతో ఒక సమావేశం నిర్వహిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. పనులు పెద్ద సంఖ్యలో చేపట్టి పచ్చదనాన్ని కాపాడాలని సూచించారు. ఉపాధి హామీ పథకాన్ని వినియోగించుకొని చెక్ డ్యాములు, ఇతర పనులు చేపట్టాలని డిప్యూటీ సీఎం సూచించారు. హైదరాబాద్ మహానగరంతో పాటు పరిసరాల్లో 59 అర్బన్ పార్కులు ఉన్నాయి, ఒత్తిడిలో జీవించే నగర ప్రజలు ఉపశమనం పొందేందుకు వీటిని అభివృద్ధి చేయాలని అర్బన్ పార్క్‌ల ద్వారా ఆదాయాన్ని పెంచుకునే మార్గాలను అన్వేషించాలని మంత్రులు సంబంధిత అధికారులను ఆదేశించారు. వన మహోత్సవం కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించాలి, విద్యార్థులకు భాగస్వామ్యం కల్పించాలని సూచించారు. చిన్న చిన్న మొక్కలు కాకుండా రెండున్నర అడుగుల ఎత్తుకు తగ్గకుండా ఉన్న మొక్కలను నాటడం ద్వారా ఎక్కువ సంఖ్యలో బతికే అవకాశం ఉంటుందని తెలిపారు.

# కొడవటంచలో ఈ నెల 9 నుండి 26 వరకు బ్రహ్మోత్సవాలు

## భక్తులకు ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మార్చి 04 (తీన్మార్ న్యూస్): శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం, కొడవటంచలో ఈ నెల 9 నుండి 26వ తేది వరకు జరుగనున్న
బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పై రెవెన్యూ, పంచాయతి రాజ్, విద్యుత్, వైద్య, ఆర్టీసీ, ఆర్ డబ్ల్యూఎస్, సింగరేణి, ఆర్ అండ్ బి, సమాచార, దేవాదాయ శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ
బ్రహ్మోత్సవాల సమయములో ప్రత్యేక విధులు నిర్వహణకు గ్రామ సిబ్బందిని డిప్యూట్ చేసి, పారిశుద్యం, పరిశుభ్రత పనులు చేపట్టాలని ఆదేశించారు. దేవాలయాన్ని విద్యుద్దీ కరణ చేయడంతో పాటు పూలతో అందంగా ముస్తాబు చేయాలని సూచించారు. దేవాలయ ఆవరణలో సెంట్రల్ లైటింగ్ లైట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.
బ్రహ్మోత్సవాల రోజుల్లో దుమ్ము లేవకుండా భక్తుల సౌకర్యార్థం వాటర్ ట్యాంకర్లు ఏర్పాటు ద్వారా నీళ్లు చల్లే పనులు చేపట్టాకని తెలిపారు. బ్రహ్మోత్సవ రోజుల్లో భక్తుల సౌకర్యార్థం గ్రామంలోని అన్ని రహదారుల్లో వీధి లైట్లు ఏర్పాట్లు చేయాలన్నారు. అలాగే చెరువు వైపు, పార్కింగ్ స్థలాలు, భక్తుల వుండే జాతర స్థలాలలో తాత్కాలిక లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. జాతరకు వచ్చే కొడవటంచ బైపాస్, రేపాక కొడవటంచ రోడ్ మరియు గూడప్పల్లి-కొడవటంచ దారులలో అడ్డంగా ఉన్న పొదలు ముళ్ళ పొదలు తొలగించి, మొరం పోసి గుంతలు పూడ్చు పనులు పూర్తి చేయాలని సూచించారు. తాత్కాలిక బస్టాండ్ మరియు భక్తుల వాహన పార్కింగ్ స్థలాలను గుర్తించి భక్తులకు అందుబాటులోకి తేవాలని తెలిపారు. బ్రహ్మోత్సవాల సమయంలో భక్తుల సౌకర్యార్థం త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని సూచించారు. దేవాలయ ఆవరణలో 0 6 బోర్లు ఉన్నాయని, ఇందులో 4 మాత్రమే పని చేస్తున్నాయని, మిగతా 2 బోర్లు మరమ్మతులు నిర్వహించి అందుబాటులో కి తేవాలని తెలిపారు. జాతర రోజులలో మిషన్ భగీరథ మంచినీరు సరఫరా చేయాలని, నీళ్ల ట్యాంకుల దగ్గర భక్తుల వాడిన నీరు భూమిలో ఇంకు పోయేందుకు ఇంకుడుగుంతలు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. మహిళలు సౌకర్యార్థం స్నాన ఘట్టాలు వద్ద బట్టలు మార్చుకొనే గదులు మరియు తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు.
జాతర సమయములో ప్రత్యేక విధులు నిర్వహించుటకు రెవెన్యూ సిబ్బందిని డిప్యూట్ చేయాలని సూచించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల రద్దీని అనుసరించి తగు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. శ్రీ స్వామివారి దర్శనం నిమిత్తం క్యూలైన్ వద్ద వీఐపీలు వచ్చినప్పుడు ప్రోటోకాల్ ప్రకారం దర్శనం కల్పించుట, కళ్యాణం జరుగు రోజు తేది: 10-03-2025, బండ్లు తిరుగు రోజు 14-03-2025 (బోనములు, పెద్ద రథం, ఎడ్ల బండ్లు, ప్రభ బండ్లు, ఇతర వాహనాలు తిరుగు) సమయంలో మరియు గజవాహనముల సమయంలో ప్రశాంతంగా జరుగుటకు తగు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. జాతర సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతలకు భంగం కలుగకుండా పర్యవేక్షించుటకు పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. శ్రీ స్వామివారి బ్రహ్మోత్సవముల సందర్భంగా ఎటువంటి ఆటంకం కలగకుండా 24 గంటలు నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. భక్తులు అధిక సంఖ్యలో ఉండు ప్రదేశాలలో లైటింగ్ కొరకు అవసరం ఉన్నచోట క్రొత్త పోల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. బ్రహ్మోత్సవాల రోజులలో భక్తుల సౌకర్యార్థం అత్యవసర వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అత్యవసర మందులు, వైద్య సిబ్బంది 24 గంటలు భక్తులకు అందుబాటులో ఉండే విధముగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వాటర్ ట్యాంకులు, త్రాగునీటి వనరులను క్లోరినేషన్ చేయాలని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం 108 అంబులెన్సలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. భూపాలపల్లి డిపోతో పాటు ఇతర జిల్లాల నుండి భక్తుల సౌకర్యార్థం నిరంతరం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ డిఎం కు సూచించారు. గర్మిల్లపల్లి, టేకుమట్ల, చిట్యాల, చల్లగరిగ మీదగా కొడవటంచ దేవాలయమునకు వచ్చు విధంగా బస్సు సర్వీసులు ఏర్పాటు చేయాలని అన్నారు. భూపాలపల్లి నుండి పరకాల వెళ్లే బస్సులు భాగిర్తిపేట మీదగా కొడవటంచ ఆలయం వరకు, రేగొండ నుండి పరకాలకు వెళ్ళే విధంగా బస్సు సర్వీసులు ఏర్పాటు చేయాలని తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా సింగరేణి కాలరీస్ నుండి స్కౌట్స్ సిబ్బంది క్యూలైన్ మెయింటెనెన్స్, భక్తులకు త్రాగునీరు సరఫరా చేయు సేవలు అందించాలని అన్నారు. కొడవటంచ గ్రామానికి వచ్చు దారిలో కొడవటంచ బైపాస్, రేపాక, చల్లగరిగ మరియు గూడప్పల్లి రహదారిలో పిచ్చి చెట్లు, ముళ్ళ కంపలు తొలగించి గుంతలు పూడ్చాలని తెలిపారు. బాగార్తిపేట నుండి కొడవటంచ దేవాలయమునకు వచ్చు రోడ్డుకు మరమ్మతులు చేయాలని సూచించారు. ఎలాంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని అగ్నిమాపక శాఖ అధికారులను ఆదేశించారు. జాతర ప్రాంగణములో భక్తుల సౌకర్యార్థం చలువ పందిర్లు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ నారాయణరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా మధుసూదన్, ఆర్డీవో రవి, డిఎస్పీ సంపత్ రావు, ఈఓ మహేష్, తహసీల్దార్, ఎంపిడిఓ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకి నాణ్యమైన భోజనం అందించాలి

## ఇంటర్మీడియేట్ విద్యార్థినీలు మంచిగా పరీక్షలు రాయాలి

## పదవతరగతి విద్యార్థినిలపై ప్రత్యేక శ్రద్ధ ఉంచాలి

## ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ కళాశాల, పాఠశాలను ఆకస్మిక తనిఖీ

## మెను ప్రకారం విద్యార్థినిలకు భోజనం వడ్డించాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట, మార్చి 04 (తీన్మార్ న్యూస్): విద్యార్థులకి నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం ఐలాపురంలోని చివ్వేంల ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ కళాశాల, పాఠశాలను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వంట గదిని సందర్శించి స్టాక్ రిజిస్టర్ ని పరిశీలించి మెను ప్రకారం విద్యార్థినిలకు భోజనం వడ్డించాలని సిబ్బంది కి సూచించారు.స్టాఫ్ హాజరు పట్టికని పరిశీలించి ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచించారు. ఇంటర్మీడేయేట్ విద్యార్థినిలతో మాట్లాడుతూ బుధవారం నుండి జరగబోయే వార్షిక పరీక్షలలో భయపడకుండా బాగా రాసి మంచి మార్కులు తెచ్చుకోవాలని ఆకాక్షించారు. మెను ప్రకారం భోజనం వడ్డీస్తున్నారా అని విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు. పదవతరగతి పరీక్షలలో విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని అలాగే ఉపాధ్యాయురాలు కూడా విద్యార్థుల కొరకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, అలాగే చదువులో వెనకబడిన వారిపై ప్రత్యేక శ్రద్ద పెట్టి వారిని ప్రోత్సహించి జిల్లాలో ఉత్తీర్ణత శాతం పెంచాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమం లో ప్రిన్సిపల్ దుర్గాభవాని, వైస్ ప్రిన్సిపాల్స్ షభానా, కావ్య, వార్డెన్ లలిత,ఉపాధ్యాయురాలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# యునోస్కో గుర్తింపు పొందిన రామప్పకు విదేశీ పర్యాటకులు

## ప్రసాద్ స్కీమ్ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు జిల్లా, మార్చి 04 (తీన్మార్ న్యూస్): యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయానికి రానున్న రోజులలో విదేశీ పర్యటకులు పెద్ద ఎత్తున రానున్నారని, ప్రసాద్ స్కీమ్ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. మంగళవారం వెంకటాపూర్ మండలం పాలంపేట లోని రామప్పలో ప్రసాద్ స్కీమ్ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతొ కలసి పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రానున్న మే రెండో తేదీన ప్రపంచ సుందరి పోటీలు జరుగుతున్న నేపథ్యంలో పలు దేశాలకు చెందిన పోటీ మహిళలు పోటీ హైదరాబాద్ కు రానున్న సందర్భంలో జిల్లాలోని పర్యాటక స్థలాలను పర్యటించే అవకాశం ఉందని, దీనిని దృష్టిలో ఉంచుకొని సంబంధిత శాఖల అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రసాద్ స్కిం ద్వారా చేపట్టిన పనులను ఏప్రిల్ 20 వ తేది లోపు పూర్తి చేయాలని, రామప్ప పరిసర ప్రాంతాన్ని సుందరికరించి గ్రీనరీ పెంచాలని అధికారులకు సూచించారు. కాకతీయ కట్టడాలను ప్రపంచవ్యాప్తంగా తెలియజేయడానికి విదేశీ పర్యటకులకు అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని, రాష్ట్రంలో మొదటిసారిగా ప్రపంచ సుందరి పోటీలు నిర్వహిస్తున్న సందర్భంగా ఆయా దేశాల సుందరి మనలను పర్యాటక ప్రాంతాలకు తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని ఆయన వివరించారు. ప్రపంచ దేశాల పర్యాటకులను ఆకట్టుకునే విధంగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, డి పి ఓ దేవ్ రాజ్, అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ డాక్టర్ కుసుమ సూర్య కిరణ్, పర్యాటక అభివృద్ధి సంస్థ డి ధనరాజ్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయ్ కుమార్, ఎంపీడీవో రాజు, తహసిల్దార్ గిరిబాబు, ఎంపీఓ, విష్ణువర్ధన్ సైట్ ఇంచార్జీ, తదితరులు పాల్గొన్నారు.

# బేస్ బాల్ క్రీడాకారులను అభినందించిన జిల్లా కలెక్టర్



మహబూబాబాద్ జిల్లా, మార్చి 04 (తీన్మార్ న్యూస్): సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో ఫిబ్రవరి 28 నుంచి మార్చి 2 వరకు జరిగిన ఐదవ రాష్ట్రస్థాయి బేస్ బాల్ సబ్ జూనియర్ బాల బాలికల పోటీల్లో రాష్ట్రస్థాయిలో రన్నర్స్ గా నిలిచిన బాలుర జట్టును మంగళవారం ఐ.డి.ఓ.సి లోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అడిషనల్ కలెక్టర్ వీర బ్రహ్మచారి అభినందించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ గతంలో సీనియర్ బేస్ బాల్ పోటీల్లో కూడా మూడో స్థానం సాధించారని, ఇప్పుడు సబ్ జూనియర్ బేస్ బాల్ పోటీల్లో రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం సాధించడం జిల్లాకు గర్వకారణమని అన్నారు. భవిష్యత్తులో ప్రథమ స్థానంలో నిలిచి మహబూబాబాద్ జిల్లా పేరు ప్రతిష్టలు నిలబెట్టాలని సూచించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో బెస్ట్ పిక్చర్ గా అవార్డు అందుకున్న కేసముద్రం మండలం కల్వాల మోడల్ స్కూల్ విద్యార్థి పరమేష్ ను, జిల్లా బేస్బాల్ క్రీడాకారులను పథకాలు సాధించేలా ప్రోత్సహిస్తున్న మహబూబాబాద్ జిల్లా సెక్రెటరీని ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీ అభినందించారు. ఇంకా మరెన్నో పథకాలు సాధించేలా నిత్య సాధన చేయాలని జిల్లా కలెక్టర్, ఎస్పీ సూచించారు. క్రీడాకారులను, జిల్లా అసోసియేషన్ ను కలెక్టర్ మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో బేస్ బాల్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా సెక్రెటరీ కల్లూరి ప్రభాకర్, డివైఎస్ఓ జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద బీఎన్ఎస్ఎస్ 163 సెక్షన్ అమలు

## విద్యార్థులు బాగా చదివి పరీక్షలు రాయాలి

## ప్రయాణ సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలి

## పరీక్షా కేంద్రానికి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురావద్దు

## సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్




సూర్యాపేట, మార్చి 04 (తీన్మార్ న్యూస్): ఈ నెల 05 వ తేది నుండి 25 వరకు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు జరగనున్న ఇంటర్ పరీక్షలకు సంభందించి అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు శాఖ అన్ని రకాల పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పరీక్షా కేంద్రాల వద్ద 163 బి.ఎన్.యస్.యస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, మరియు చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు, మూసి వేయాలని అన్నారు. పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దని అన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు హాల్ టికెట్ నందు పొందుపరిచిన విధంగా సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి, పరీక్షా సమయంకు ముందస్తుగా ఇంటి నుండి బయలుదేరాలి, కంగారుగా వెళ్ళవద్దు, రోడ్డు పై ప్రయాణ సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. విద్యార్థులను పరీక్షా కేంద్రాలకు తరలించే వాహనాలు మంచి కండీషన్ లో ఉంచుకోవాలి అన్నారు. పరీక్ష కేంద్రంలోకి వెళ్లేముందు తనిఖీలు నిర్వహించే సిబ్బందికి సహకరించగలరని పేర్కొన్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రానికి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు తమ వెంట తెచ్చుకోవద్దు అని తెలిపినారు విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షలు బాగా రాయాలి అవకతవకలకు పాల్పడవదద్దు అని కోరారు. ప్రతిఒక్కరూ బాగా రాయాలని శుభాకాంక్షలు తెలిపినారు.



## రాష్ట్రాల వైఫల్యం వల్లే ఔషధ ధరలు పెరిగాయి : సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ :** అందుబాటు ధరల్లో వైద్య సంరక్షణ, సదుపాయాలు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమే ప్రైవేటు ఆస్పత్రులకు ప్రోత్సాహకంగా మారిందని వ్యాఖ్యానించింది. ప్రైవేటు ఆస్పత్రులన్నీ రోగులు, వారి బంధువులతో బలవంతంగా అధిక ధరలతో కూడిన మందులను కొనుగోలు చేయిస్తున్నాయని ఆరోపిస్తూ దాఖలైన పిటిషన్‌పై తాజాగా సుప్రీంలో విచారణ జరిగింది. తమ ఫార్మసీల నుంచే ఔషధాలు కొనుగోలు చేయాలని రోగులను బలవంతం చేయకుండా ప్రైవేటు ఆసుపత్రులకు ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ కోరారు. నియంత్రణ చర్యలు తీసుకోవడంలో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని, దానివల్ల రోగులు దోపిడీకి గురవుతున్నారని పేర్కొన్నారు. పిటిషనర్ వాదనతో సుప్రీం ధర్మాసనం ఏకీభవించింది. రోగులకు సూచించిన ఔషధం వేరే చోట తక్కువ ధరకు లభిస్తున్నప్పుడు, దానిని తమ ఫార్మసీలోనే కొనుగోలు చేయాలని ప్రైవేటు ఆసుపత్రులు బలవంతం చేయకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది. ముఖ్యంగా సమాజంలోని పేద వర్గాలకు ప్రాణాధార ఔషధాలు అందుబాటు ధరల్లో లభించడం కష్టమైపోయిందని వ్యాఖ్యానించింది. పౌరులు ఈ రకమైన దోపిడీకి గురికాకుండా రక్షించేందుకు తగిన మార్గదర్శకాలు రూపొందించాలని కేంద్రాన్ని ఆదేశించింది. ఇదే విషయమై గతంలో సుప్రీంకోర్టు రాష్ట్రాలకు నోటీసులు ఇచ్చింది. వాటికి ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, బిహార్, తమిళనాడు, హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలు స్పందించాయి. కౌంటర్ అఫిడవిట్‌ను దాఖలు చేశాయి. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ధరల నియంత్రణ ఆదేశాలపైనే తాము ఆధారపడతామని పేర్కొన్నాయి. అత్యవసర ఔషధాలు అందుబాటు రేటులో లభ్యమయ్యేలా చూసేందుకు వాటి ధరలను నిర్ణయించినట్లు తెలిపాయి. ఆసుపత్రిలోని ఫార్మసీలోని మందులు కొనుగోలు చేయాలనే ఒత్తిడి ఏదీ లేదని కేంద్రం కోర్టుకు సమాధానమిచ్చింది.



## 'నా వల్లే లాలూ రాజకీయాల్లో ఎదిగారు' : నీతీశ్

**పాట్నా :** ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్‌పై బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అసెంబ్లీలో తన ప్రసంగాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించిన అతనిపై సీఎం తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. గతంలో బిహార్‌లో అభివృద్ధి ఏమీ జరగలేదని, తన హయాంలోనే జరిగిందన్నారు. ఈ సందర్భంగా తన వల్లే లాలూ ప్రసాద్ యాదవ్ రాజకీయాల్లో ఎదిగారని వ్యాఖ్యానించారు. "గతంలో బిహార్‌లో పరిస్థితి ఎలా ఉండేదో గుర్తుందా? సాయంత్రం అయ్యిందంటే ఎవ్వరూ బయటకు వచ్చేవారు కాదు. నీవు చిన్నపిల్లాడివి. వెళ్లి ప్రజలను అడుగు. మీ నాన్న ఈ స్థాయిలో ఉన్నాడంటే అది నా వల్లే. లాలూకు ఎందుకు అండగా నిలుస్తున్నారని మీ సొంత మనుషులే అడిగారు. అయినప్పటికీ.. మద్దతు ఇచ్చా' అని నీతీశ్ కుమార్ పేర్కొన్నారు. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా అసెంబ్లీలో మాట్లాడిన తేజస్వీ యాదవ్.. రాష్ట్రంలో అభివృద్ధి గురించి మాట్లాడారు. ఆదాయం లేనప్పటికీ బడ్జెట్ పెరుగుతూ పోతుండటంపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. బడ్జెట్‌ను అబద్ధాల పుట్ట అని ఆరోపించారు. తన తండ్రి లాలూ ప్రసాద్ ప్రభుత్వ హయంలో రాష్ట్రంలో ఎంతో అభివృద్ధి జరిగిందని, ప్రస్తుత ప్రభుత్వంలో మాత్రం అన్నీ తప్పుడు లెక్కలేనని విమర్శించారు. ముఖ్యమంత్రి నీతీశ్ అసెంబ్లీలో ప్రసంగిస్తున్న సమయంలో తేజస్వీ అడ్డుకునే ప్రయత్నం చేయగా.. తేజస్వీపై సీఎం తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.



## తల్లికి కడసారి నమస్కరించి పరీక్షకు వెళ్లిన విద్యార్థి..

**తిరునల్వేలి :** కొద్దిగంటల్లో పరీక్షకు వెళ్తామనగా తల్లి చనిపోతే.. చేయిపట్టుకొని నడిపించిన అమ్మ కానరాని లోకాలకు వెళ్లిపోతే.. జీవితం పెట్టిన ఆ పరీక్ష ముందు ఆ పసిమనసు విలవిల్లాడింది. తండ్రి అండలేదు.. సోదరి భవిష్యత్తు కళ్లముందు ఉంది. అందుకే కాలం వేసిన శిక్షకు లొంగిపోవద్దనుకున్న ఆ పిల్లాడు.. అడుగులు ముందుకేశాడు. చివరిసారిగా అమ్మ పాదాలకు నమస్కరించి ఇంటర్ పరీక్ష రాయడానికి వెళ్లాడు. హృదయాలను మెలిపెట్టే ఈ ఘటన తమిళనాడులో చోటుచేసుకుంది. తమిళనాడు లో మార్చి 3 నుంచి ఇంటర్ రెండో సంవత్సరం విద్యార్థులకు వార్షిక పరీక్షలు ప్రారంభమయ్యాయి. తిరునల్వేలిలోని వల్లియూర్‌కు చెందిన సునీల్ కుమార్ కొద్దిగంటల్లో పరీక్షకు వెళ్తాడనగా.. గుండె సమస్యతో అతడి తల్లి ఆకస్మికంగా చనిపోయింది. ఆరు సంవత్సరాల క్రితమే తండ్రిని కోల్పోయాడు. ఆ తల్లే సునీల్, అతడి సోదరిని పెంచి పెద్ద చేసింది. వారికి ఆమే ఆధారం. ఇలాంటి సమయంలో తల్లిని కోల్పోయిన ఆ పిల్లాడు ఎంతో వేదనకు గురయ్యాడు. కానీ బంధువులు, చుట్టపక్కలవారి ప్రోత్సాహంతో బాధ దిగమింగుకొని పరీక్ష రాయడానికి వెళ్లాడు. వెళ్లేముందు చివరిసారిగా తల్లిపాదాల వద్ద హాల్‌టికెట్ ఉంచి ఆశీస్సులు తీసుకున్నాడు. కానీ అప్పుడు తనను తాను నియంత్రించుకోలేక వెక్కివెక్కి ఏడ్చాడు. కానీ ఇతర సభ్యులు అతడిని ఓదార్చి, ఎగ్జామ్ సెంటర్ వద్ద దిగబెట్టారు. బాగా చదవాలని తల్లి కోరుకునేదని గుర్తుచేశారు. మరోవైపు సోదరి భవిష్యత్తు అతడి కళ్లముందు కదలాడింది. ఈ ఘటన తమిళనాడు ప్రభుత్వం దృష్టికి చేరింది. విద్యాశాఖ మంత్రి అన్బిల్ మహేశ్ బృందం సునీల్‌తో మాట్లాడింది. అవసరంలో అండగా ఉంటామని భరోసా ఇచ్చింది. ఒక సోదరుడిలా తోడుగా ఉంటామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ హృదయవిదారక ఘటనపై సీఎం ఎంకే స్టాలిన్ ఎక్స్ వేదికగా స్పందించారు.

# ఖర్గేతో డీకే భేటీ.. సీఎం మార్పు జరగనుందా?



**బెంగళూరు:** కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సీఎం పదవి స్వీకరిస్తారంటూ గత కొంత కాలంగా ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలోనే ఆయన కాంగ్రెస్ జాతీయా ధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సమావేశం కావడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రంలో నాయకత్వ మార్పుపై ఊహాగానాలు వెల్లువెత్తిన వేళ.. వీరిద్దరి భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది.

**అందుకే ఖర్గేను కలిశా..** ఖర్గేతో తన సమావేశం ప్రోటోకాల్‌కు సంబంధించిన అంశమని శివకుమార్ తెలిపారు. "ఆయన మా పార్టీ అధ్యక్షుడు. మా నాయకుడు. ప్రోటోకాల్ ప్రకారం ఆయనను నేను రిసీవ్ చేసుకోవాల్సి ఉంది. అందుకే ఖర్గేను కలిశా. బెంగళూరులో పార్టీ కొత్త కార్యాలయం శంకుస్థాపన కోసం ఆయనను ఆహ్వానించాం. ఈ సందర్భంగా ఆయనతో ఎన్నో విషయాలపై చర్చించా" అని డీకే వెల్లడించారు. కాగా.. కర్ణాటక ముఖ్యమంత్రిగా డీకే బాధ్యతలు స్వీకరిస్తారంటూ చాలా రోజులుగా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అందుకు ఆయన పార్టీ మారనున్నారంటూ వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ సీఎం వీరప్ప మొయిలీ కీలక వ్యాఖ్యలు చేశారు. డీకే సీఎం కావడం ఖాయ మని.. దీన్ని ఎవరూ అడ్డుకోలేరని వ్యాఖ్యానించారు. ఆయన సీఎం పదవి చేపట్టడం అనేది కాలపరిమితితో కూడుకున్నదని, అయితే అది కచ్చితంగా జరుగుతుందన్నారు. వీరప్ప వ్యాఖ్యల పై స్పందించిన సహాయక మంత్రి కేఎన్ రాజన్న.. ఇది కేవలం మొయిలీ వ్యక్తిగత అభిప్రాయం మాత్రమేనని, దీనిపై అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుందని పేర్కొన్నారు. ఇదే విషయంపై డీకే మాట్లాడారు. ఈ ప్రకటనలు ఆయన వ్యక్తిగతమని.. ఖర్గే నిర్ణయానికి తాను కట్టుబడి ఉన్నట్లు స్పష్టం చేశారు. అయినప్పటికీ.. వీరప్ప చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఇది జరిగిన కొన్ని గంటల వ్యవధిలోనే ఖర్గేతో డీకే భేటీ కావడంతో.. ఊహాగానాలు మరింత జోరందుకున్నాయి. త్వరలో ఆయన సీఎం పీఠంపై కూర్చోవడం ఖాయమంటూ ప్రచారం కొనసాగుతోంది.

## భారత్‌తో మా సంబంధాలు బలంగానే ఉన్నాయి : బంగ్లాదేశ్



**బంగ్లాదేశ్ :** భారత్‌- బంగ్లాదేశ్‌ల మధ్య సంబంధాలు క్షీణించాయనే వాదనలను ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్ కొట్టిపారేశారు. ఢాకా, దిల్లీల మధ్య సంబంధాలు బలంగానే ఉన్నాయన్నారు. బీబీసీ బంగ్లాకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయంపై మాట్లాడారు. 'భారత్‌- బంగ్లాల మధ్య సంబంధాలు బలంగానే ఉన్నాయి. అయితే, ఇటీవల కొన్ని విభేదాలు తలెత్తాయి. అవి వచ్చి పోయే మేఘాల్లాంటివి. తప్పుడు సమాచారం, దుష్ప్రచారాలే ఈ సంఘర్షణలకు కారణం. వీటిని తొలగించేందుకు, ఇరుదేశాల మధ్య సహకారాన్ని పునరుద్ధరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. మా అధికారులు నిరంతరం ఆ దేశంతో సంప్రదింపులు జరుపుతున్నారు' అని యూనస్ పేర్కొన్నారు. బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా చోటుచేసుకున్న ఆందోళనకర పరిస్థితుల నేపథ్యంలో గతేడాది ఆగస్టు 5న ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆమె భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. మహమ్మద్ యూనస్ నేతృత్వంలో బంగ్లాలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది. ఈ క్రమంలోనే అక్కడున్న హిందూ మైనార్టీలపై దాడులు జరిగాయి. దీనిపై భారత్ ఎప్పటికప్పుడు తన ఆందోళనను వ్యక్తంచేస్తూ వచ్చింది. ఈ క్రమంలోనే ఇరుదేశాల మధ్య సంబంధాలు బలహీనపడ్డాయి. అయితే, భారత్‌- బంగ్లాల మధ్య సత్సంబంధాలను కొనసాగించాలని భావిస్తున్నట్లు ఇరుదేశాలు పేర్కొంటూ వస్తున్నాయి. ఇదిలాఉండగా.. భారత్‌లో ఉన్న హసీనాపై బంగ్లాదేశ్‌కు చెందిన అంతర్జాతీయ క్రైమ్ ట్రైబ్యునల్ గతంలో అరెస్టు వారెంట్ జారీ చేసింది. దీంతో ఆమెను తిరిగి రప్పించేందుకు అక్కడి అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఆమెతోపాటు పలువురు మాజీ క్యాబినెట్ మంత్రులు, సలహాదారులు, మిలిటరీ అధికారులపైనా అరెస్టు వారెంట్‌లు జారీ అయ్యాయి. మరోవైపు.. దేశాన్ని అస్థిరపరిచే కుట్రదారులను, చట్ట ఉల్లంఘనలకు పాల్పడేవారే లక్ష్యంగా యూనస్ సర్కారు 'ఆపరేషన్ డెవిల్ హంట్'ను చేపట్టింది.

## రష్యాకు లొంగిపోయేలా చేయడానికే మిలిటరీ సాయం నిలిపివేత : కీవ్



**రష్యా :** రష్యాతో జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో కీవ్‌కు సైనిక సాయం నిలిపివేయాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయాన్ని ఉక్రెయిన్ ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. అగ్రరాజ్యం తమకు వ్యతిరేకంగా తీసుకుంటున్న చర్యలు క్రమంగా తమ దేశాన్ని రష్యాకు లొంగిపోయేలా చేయాలనే ఉద్దేశంతో చేస్తున్నట్లు ఉన్నాయని ఆ దేశ పార్లమెంటరీ విదేశీ వ్యవహారాల కమిటీ చీఫ్ మెరెజ్‌కో ఆరోపించారు. ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి మధ్య వాగ్వాదం నెలకొన్న నేపథ్యంలో కీవ్‌పై ఒత్తిడి తీసుకురావడానికే ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నారని యూరోపియన్ దేశాలు ఆరోపించా యి. అగ్రరాజ్యం సాయం లేకుండా కీవ్ రష్యాతో పోరాటం చేయగలదా అని ఆందోళన వ్యక్తం చేశాయి. ప్రకటన వెలువ డిన అనంతరం ఐరోపా దేశాల నేతలు అత్యవసర చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. జర్మనీ తదుపరి ఛాన్స్‌లర్‌గా బాధ్య తలు చేపట్టనున్న ఫ్రెడరిక్ మెర్జ్ అమెరికా ప్రకటనను వ్యతిరే కించారు. ట్రంప్ నిర్ణయం ఉక్రెయిన్ రక్షణ ప్రయత్నాలను మరింత బలహీనపరిచే ఉద్దేశపూర్వక చర్యగా ఉందని అన్నా రు. అగ్రరాజ్యం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల ఉక్రెయిన్‌కు ఇప్పటికే అందుబాటులో ఉన్న వందల మిలియన్ డాలర్ల విలువైన ఆయుధాలపై ప్రభావం పడనుందని ది న్యూయార్క్ టైమ్స్ వెల్లడించింది. ట్రంప్‌తో సమావేశం అనంతరం జెలెన్‌స్కీ లండన్‌లో నిర్వ హించిన ఐరోపా దేశాధినేతల సమా వేశంలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా మాట్లాడు తూ.. అగ్రరాజ్యంతో ఖనిజాల ఒప్పందానికి తాము సిద్ధమేనని పేర్కొన్నారు. రష్యాతో యుద్ధం ముగింపు ఇంకా సుదూరతీరం లోనే ఉందని, అప్పటివరకు అగ్రరాజ్యం సహకారం అందు తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మిలిటరీ సాయం నిలిపివేస్తున్నట్లు అమెరికా ప్రకటించడం గమనార్హం.

## యుద్ధ విమానాల తయారీలోకి ప్రైవేటు రంగం

### డిఫెన్స్ ప్యానెల్ క్లియరెన్స్



**న్యూఢిల్లీ :** భారత్‌లో యుద్ధ విమానాల తయారీలోకి ప్రైవేటు రంగం కూడా అడుగుపెట్టేందుకు మార్గం మరింత సుగమం అయింది. తాజాగా దీనికి సంబంధించి డిఫెన్స్ ఎంపవర్‌మెంట్ కమిటీ ఈ మేరకు పలు సూచనలు చేసింది. తేలికపాటి యుద్ధవిమానం తేజస్ ఉత్పత్తిని వేగవంతం చేసేందుకు ఐదుగురు సభ్యుల కమిటీని ఇటీవల నియమించిన విషయం తెలిసిందే. ఇది తాజాగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు నివేదిక సమర్పించింది. తాజాగా ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులు ఓ ఆంగ్ల పత్రికతో మాట్లాడుతూ.. రక్షణ మంత్రి ఈ సూచనల అమలును దశలవారీగా చేపట్టాని తెలిపారని పేర్కొన్నారు. వాయుసేన చీఫ్ అమర్ ప్రీత్ సింగ్ కొన్ని నెలల నుంచి భారత్‌లో తేజస్ ఉత్పత్తి, డెలివరీల్లో జాప్యంపై బహిరంగంగానే విమర్శలు చేస్తున్నారు. ఓ పక్క వాయుసేన ఆపరేషనల్ స్క్వాడ్రన్ల సంఖ్య పడిపోతుండటంపై కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కమిటీకి రక్షణశాఖ కార్యదర్శి రాజేశ్ కుమార్ సింగ్ అధ్యక్షతవహించారు. తాజాగా ఇది స్వల్పకాల, మధ్యకాల, దీర్ఘకాలంలో తీసుకోవాల్సిన చర్యలతో తేజస్ తయారీల్లోని సమస్యలను అధిగమించవచ్చని పేర్కొంది. ముఖ్యంగా ప్రైవేటు రంగాన్ని భాగస్వామిని చేయడంతో ఈ సమస్యలను అధిగమించవచ్చని పేర్కొంది. వాయుసేన వచ్చే 20 ఏళ్లలో వివిధ వేరియంట్లకు చెందిన దాదాపు 350 తేజస్ విమానాలను వినియోగించాలని భావిస్తోంది. కానీ, అమెరికా నుంచి ఇంజిన్ల రాకలో జాప్యం, మందకొడి ఉత్పత్తి వంటి కారణాలతో ప్రణాళిక అమల్లో తీవ్ర జాప్యం చోటు చేసుకొంది.

## రక్షణ బడ్జెట్‌ను భారీగా పెంచనున్న చైనా



**చైనా :** చైనా తన రక్షణ బడ్జెట్‌ను భారీగా పెంచే అవకాశం ఉందని సంకేతాలు ఇచ్చింది. గతేడాది 232 బిలియన్ డాలర్ల మేర రక్షణ బడ్జెట్‌ను ప్రకటించిన డ్రాగన్.. ఈ సారి దీన్ని మరింత పెంచేందుకు సిద్ధమైంది. శక్తిసామర్థ్యాల ద్వారానే శాంతి, సార్వభౌమత్వాన్ని కాపాడుకోవచ్చని చైనా అభిప్రాయపడింది. ప్రధాని లీ కియాంగ్ ప్రధాన బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న వేళ రక్షణ బడ్జెట్ పెంపు సమాచారం బయటకు వచ్చింది. చైనా తన సైనిక సామర్థ్యాలను బలోపేతం చేసే పనిలో నిమగ్నమైంది. ఎయిర్‌క్రాఫ్టుల తయారీ, అత్యాధునిక సాంకేతిక కలిగిన యుద్ధ నౌకల నిర్మాణంతో సాయుధ దళాలను ఆధునీకరించే పనిలో పడింది. ఇందుకోసం ఏటా భారీగా ఖర్చు పెడుతోంది. గతేడాది 232 బిలియన్ డాలర్లతో రక్షణ బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. అంతకుముందు ఏడాదితో పోలిస్తే 7.2శాతం ఎక్కువ. ఈ రక్షణ వ్యయంపై నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి స్పందిస్తూ.. బలమైన శక్తితోనే శాంతిని పరిరక్షించుకోవచ్చని అభిప్రాయపడ్డారు.

## ఈయూతో కలిసి పని చేసేందుకు సిద్ధం : చైనా

**చైనా :** ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించే విషయంలో అమెరికా, ఐరోపా సమాఖ్య మధ్య విభేదాలు నెలకొన్నాయి. ఇదే అదునుగా భావించిన చైనా.. ఈయూతో తన సంబంధాలను మరింత పెంచుకునేందుకు ప్రయత్నాలు చేస్తోంది. అగ్రరాజ్యం తీసుకుంటున్న ఏకపక్ష విధానాలకు వ్యతిరేకంగా ఈయూతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని చైనా పార్లమెంటు ప్రతినిధి లౌ కిన్‌జియాన్ మంగళవారం పేర్కొన్నారు. "గత 50 ఏళ్లుగా చైనా, యూరప్ మధ్య ఎటువంటి ఘర్షణలు లేవు. ఇరు వర్గాలు అనేక అంశాల్లో భాగస్వాములుగా కొనసాగుతున్నాయి. చైనా ఉత్పత్తులకు, ఇక్కడ రూపొందించే ఏఐ అనుకూల ఇ-వాహనాల బ్యాటరీలకు ఈయూ దేశాలు లాభదాయకమైన మార్కెట్‌గా ఉన్నాయి. కాబట్టి ఆ దేశాలతో సంబంధాలు మరింత పెంచుకోవడానికి ఆసక్తితో ఉన్నాం" అని లౌ కిన్‌జియాన్ పేర్కొన్నారు. చైనా-యూరప్ సంబంధాలు ఏ మూడో పక్షాన్ని లక్ష్యంగా చేసుకోవని.. వాటిపై ఆధారపడి ఉండవని పరోక్షంగా అమెరికా ఐరోపా దేశాల సంబంధాలను ఉద్దేశించి అన్నారు. ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి మీడియా ఎదుటే తీవ్ర వాగ్వాదం జరిగిన విషయం తెలిసిందే. దీనికి సంబంధించిన వీడియోలను చైనా ప్రభుత్వం ఆధ్వర్యంలోని మీడియా సంస్థలు విపరీతంగా ప్రసారం చేశాయి. ఉక్రెయిన్ యుద్ధం ముగింపు విషయంలో ట్రంప్-పుతిన్ మధ్య సయోధ్య పెరుగుతుండడం పట్ల బీజింగ్ ఆందోళన చెందుతున్నట్లు పలు అంతర్జాతీయ మీడియా వర్గాలు పేర్కొంటున్నాయి. వాషింగ్టన్‌తో మాస్కో జరుపుతున్న చర్చల గురించి జిన్‌పింగ్‌కు వివరించడానికి పుతిన్ తన ఉన్నత భద్రతా అధికారి సెర్గీ షోయిగును బీజింగ్‌కు పంపినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో చైనా ఈయూ దేశాలతో సంబంధాలపై ప్రకటన చేయడం గమనార్హం.




## కశ్మీర్‌పై ఐరాస ప్రతినిధి వ్యాఖ్యలు.. తిప్పికొట్టిన భారత్

**న్యూఢిల్లీ :** ఐరాస మానవ హక్కుల హైకమిషనర్ వోల్కర్ టర్క్ భారత్‌లోని మణిపుర్, కశ్మీర్ సమస్యలను ప్రస్తావిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. వీటిని భారత్ తరఫు ప్రతినిధి అరిందమ్ బాగ్చీ తిప్పికొట్టారు. తమపై చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదని ఇప్పటికే నిరూపితమైందని స్పష్టంచేశారు. జెనీవాలో జరిగిన 58వ మానవ హక్కుల మండలిలో గ్లోబల్ అప్‌డేట్‌పై టర్క్ మాట్లాడారు. 'మణిపుర్‌లో హింస, శాంతిస్థాపన వంటి పలు సమస్యలు పరిష్కరించడానికి వేగవంతంగా చర్చలు జరపాలని కోరుతున్నా. కశ్మీర్‌తో సహా పలు ప్రాంతాల్లో మానవ హక్కుల పరిరక్షకులు, స్వతంత్ర జర్నలిస్టులపై నిర్బంధ చట్టాలు విధించడం, పౌరులు తిరిగే ప్రాంతాలను వినియోగించుకోకుండా ఆంక్షలు పెట్టడంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నా. భారత దేశానికి ప్రజాస్వామ్యం, సంస్థలు అతిపెద్ద బలం. అవి ఆ దేశ అభివృద్ధికి, వైవిధ్యానికి ఆధారం. ప్రజాస్వామ్యాన్ని సమాజంలోని అన్ని స్థాయిల్లోనూ పెంపొందించాల్సిన అవసరం ఉంది' అని టర్క్ పేర్కొన్నారు. దీనిపై అరిందమ్ బాగ్చీ స్పందిస్తూ.. భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం, శక్తివంతమైన దేశమని పేర్కొన్నారు. గ్లోబల్ అప్‌డేట్‌లో టర్క్ పేర్కొన్న నిరాధారమైన వ్యాఖ్యలు క్షేత్రస్థాయిలో విరుద్ధంగా ఉన్నాయన్నారు. భారత్‌పై చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదని దేశ ప్రజలు ఇప్పటికే నిరూపించారని స్పష్టంచేశారు. గ్లోబల్ అప్‌డేట్‌లో ఇలాంటి తప్పుడు సమాచారం ఉండటంపై ఆందోళన వ్యక్తంచేశారు. ఇతరులు చేసే వ్యాఖ్యలనే చెప్పాలనేటట్లు టర్క్ తీరు ఉందని బాగ్చీ ఆక్షేపించారు.

## మహారాష్ట్ర మంత్రి ధనంజయ్ ముండే రాజీనామా



**ముంబాయి :** మహారాష్ట్రలోని బీడ్ జిల్లాలో సర్పంచ్ దారుణ హత్య వ్యవహారం రాజకీయ ప్రకంపనలు రేపుతోంది. ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ధనంజయ్ ముండే తన మంత్రి పదవికి రాజీనామా చేశారు. సర్పంచ్ సంతోష్ దేశ్‌ముఖ్ హత్య కేసులో ఆయనపై ఆరోపణలు రావడంతో మంత్రి పదవికి రాజీనామా చేయాలని ధనంజయ్ ముండేను సీఎం దేవేంద్ర ఫడణవీస్ ఆదేశించినట్లు సమాచారం. దీంతో ఆయన తన రాజీనామాను సమర్పించినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. దీనిపై ఫడణవీస్ మాట్లాడుతూ ముండే రాజీనామాను తాను ఆమోదించి.. గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌కు పంపానని మీడియాకు తెలిపారు. ఎన్సీపీ అజిత్ పవార్ వర్గంలో కీలకనేత అయిన ధనంజయ్ ముండే సొంత జిల్లా బీడ్‌లో మసాజోగ్ గ్రామ సర్పంచి సంతోష్ దేశ్‌ముఖ్‌ను కిడ్నాప్ చేసి ఆ తర్వాత చిత్రహింసలకు గురిచేసి చంపిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. ఈ హత్యోదంతానికి సంబంధించిన కేసులో మంత్రి సన్నిహితుడు వాల్మిక్ కరాడ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. దీంతో ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి రాజీనామా చేయాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. మరోవైపు, మంత్రి ధనంజయ్ ముండేకు గట్టి మద్దతు ఇస్తున్న ఎన్సీపీ చీఫ్ అజిత్ పవార్‌కు, మంత్రికి వ్యతిరేకంగా ఉన్న ఆధారాలను తాను సమర్పించినట్లు సామాజిక కార్యకర్త అంజలి దమానియా పేర్కొనడంతో మంత్రి రాజీనామా చేయాలన్న డిమాండ్లు మళ్లీ మొదలయ్యాయి. ఎన్సీపీ (శరద్ పవార్) కార్యనిర్వాహక అధ్యక్షురాలు సుప్రియా సూలే సైతం ధనంజయ్ ముండే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో ఇటీవల ధనంజయ్ మాట్లాడుతూ.. తనను మంత్రి పదవికి రాజీనామా చేయాలని సీఎం దేవేంద్ర ఫడణవీస్ లేదా డిప్యూటీ సీఎం అజిత్ పవార్ చెప్తే వెంటనే రాజీనామా చేస్తానన్నారు.






# కంగారూలపై ప్రతీకారం

## ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌కు భారత్

- విరాట్ కోహ్లీ సూపర్ ఇన్నింగ్స్
- టీమిండియా ఆల్‌రౌండ్ ప్రదర్శన

**దుబాయ్:** ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో టీమ్‌ఇండియా ఫైనల్‌కు చేరింది. మంగళవారం ఆస్ట్రేలియాతో జరిగిన తొలి సెమీ ఫైనల్‌లో 4 వికెట్ల తేడాతో భారత్ ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆసీస్.. 49.3 ఓవర్లలో 264 పరుగులకు ఆలౌటైంది. ఈ లక్ష్యాన్ని టీమ్‌ఇండియా 48.1 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి ఛేదించింది. దీంతో 2023 వన్డే ప్రపంచ కప్ ఫైనల్ ఓటమికి కంగారూలపై భారత్ ప్రతీకారం తీర్చుకున్నట్లయింది. విరాట్ కోహ్లీ (84, 98 బంతుల్లో 5 ఫోర్లు) జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. శ్రేయస్ అయ్యర్ (45, 62 బంతుల్లో 3 ఫోర్లు) మరోసారి మంచి ప్రదర్శన చేశాడు. కేఎల్ రాహుల్ (42, 34 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు), హార్దిక్ పాండ్య (28, 24 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్స్‌లు) రాణించారు. రోహిత్ శర్మ (28, 29 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్), అక్షర్ పటేల్ (27, 30 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) ఫర్వాలేదనిపించారు. శుభ్‌మన్ గిల్ (8) నిరాశపర్చాడు. ఆసీస్ బౌలర్లలో ఆడమ్ జంపా 2, బెన్ ద్వార్షుయిస్, నాథన్ ఎల్లిస్, కూపర్ కనోలీ ఒక్కో వికెట్ పడగొట్టారు. మార్చి 9న ఫైనల్ మ్యాచ్ దుబాయ్‌లో జరగనుంది. బుధవారం సౌతాఫ్రికా, న్యూజిలాండ్ మధ్య జరిగే సెమీ ఫైనల్–2లో విజేతగా నిలిచిన జట్టు తుది పోరులో భారత్‌తో తలపడనుంది. ఆస్ట్రేలియా బ్యాటర్లలో కెప్టెన్ స్టీవ్ స్మిత్ (73, 96 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్), అలెక్స్ కేరీ (61, 57 బంతుల్లో 8 ఫోర్లు, 1 సిక్స్) అర్ధ శతకాలు బాదారు. ఓపెనర్ ట్రావిస్ హెడ్ (39, 33 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లు), మార్నస్ లబుషేన్ (29), బెన్ ద్వార్షుయిస్ (19), జోష్ ఇంగ్లిస్ (11), నాథన్ ఎల్లిస్ (10), మ్యాక్స్‌వెల్ (7) పరుగులు చేశారు. భారత బౌలర్లలో మహ్మద్ షమీ 3, రవీంద్ర జడేజా 2, వరుణ్ చక్రవర్తి 2, అక్షర్ పటేల్, హార్దిక్ పాండ్య ఒక్కో వికెట్ పడగొట్టారు. భారత్ వరుసగా మూడోసారి (2013, 2017, 2025) ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌కు చేరడం విశేషం. 84 రన్స్ చేసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించిన కోహ్లీ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

### మైలురాళ్లు కాదు
### జట్టు విజయం ముఖ్యం
### - కోహ్లీ

ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో టీమ్‌ఇండియా ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఆస్ట్రేలియాతో జరిగిన సెమీఫైనల్‌లో టీమ్‌ఇండియా 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఆసీస్ నిర్దేశించిన 265 పరుగుల లక్ష్యాన్ని టీమ్‌ఇండియా 48.1 ఓవర్లలో ఛేదించింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ విరాట్ కోహ్లీ (84, 98 బంతుల్లో 5 ఫోర్లు) జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. అతను సెంచరీ చేసేలా కనిపించినా ద్వార్షుయిస్ బౌలింగ్‌లో ఆడమ్ జంపాకు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. దీంతో భారత అభిమానులు తీవ్ర నిరాశ చెందారు. మ్యాచ్ అనంతరం సెంచరీ మిస్ గురించి ప్రశ్నించగా.. తాను మైలురాళ్ల గురించి ఆలోచించనని పేర్కొన్నాడు. 'నేనెప్పుడూ అటువంటి (మైలురాళ్లు) వాటిపై ఫోకస్ పెట్టను. వాటి గురించి పట్టించుకోకుంటేనే అవి జరుగుతాయి. ఒకవేళ నేను సెంచరీ చేసుంటే మంచిదే.. కానీ, జట్టు విజయం అంతకంటే ముఖ్యం' అని కోహ్లీ అన్నాడు. వన్డేల్లో వయసు పెరిగే కొద్దీ మెరుగవుతున్నారా అనే ప్రశ్నకు సమాధానమిస్తూ.. 'నాకు తెలియదు.. అది మీరే చెప్పాలి' అని విరాట్ వివరించాడు.



## ఐసీసీ వన్డే టోర్నీల్లో రోహిత్ శర్మ ప్రపంచ రికార్డు..

ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా తొలి సెమీ ఫైనల్‌లో భారత్, ఆస్ట్రేలియా తలపడుతున్నాయి. తొలుత బ్యాటింగ్ చేసిన ఆసీస్ 49.3 ఓవర్లలో 264 పరుగులకు ఆలౌటైంది. భారత్ లక్ష్యఛేదనకు దిగగా.. రోహిత్ శర్మ (28బీ 29 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్) మంచి టచ్‌లో కనిపించినా ఎక్కువ సేపు క్రీజులో నిలవలేకపోయాడు. జట్టు 43 పరుగుల వద్ద ఉన్నప్పుడు స్పిన్నర్ కూపర్ కనోలీ బౌలింగ్‌లో రోహిత్ ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగాడు. అయితే, నాథన్ ఎల్లిస్ వేసిన ఇన్నింగ్స్ రెండో ఓవర్‌లో రెండో బంతిని రోహిత్ ఫుల్ షాట్‌తో స్టాండ్స్‌లోకి పంపించాడు. ఈ సిక్సర్‌తో అతను ఓ ప్రపంచ రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. ఐసీసీ వన్డే టోర్నీల్లో (వన్డే ప్రపంచ కప్, ఛాంపియన్స్ ట్రోఫీ) అత్యధిక సిక్స్‌లు బాదిన క్రికెటర్‌గా రోహిత్ రికార్డుల్లోకెక్కాడు. వెస్టిండీస్ స్టార్ బ్యాటర్ క్రిస్ గేల్ (64 సిక్స్‌లు)ను అధిగమించిన రోహిత్ ఈ ఫీట్ సాధించాడు.

**ఐసీసీ వన్డే టోర్నీల్లో అత్యధిక సిక్స్‌లు బాదిన క్రికెటర్లు**

రోహిత్ శర్మ – 65 సిక్స్‌లు (42 ఇన్నింగ్స్‌లు)
క్రిస్ గేల్ – 64 సిక్స్‌లు (51 ఇన్నింగ్స్‌లు)
గ్లెన్ మ్యాక్స్‌వెల్ – 49 సిక్స్‌లు (30 ఇన్నింగ్స్‌లు)
డేవిడ్ మిల్లర్ – 45 సిక్స్‌లు (30 ఇన్నింగ్స్‌లు)
సౌరభ్ గంగూలీ – 42 సిక్స్‌లు.. (32 ఇన్నింగ్స్‌లు)
డేవిడ్ వార్నర్ – 42 సిక్స్‌లు (33 ఇన్నింగ్స్‌లు)
ఇయాన్ మోర్గాన్ – 40 సిక్స్‌లు (40 ఇన్నింగ్స్‌లు)
ఏబీ డివిలియర్స్ – 39 సిక్స్‌లు.. (35 ఇన్నింగ్స్‌లు)
బ్రెండన్ మెక్‌కల్లమ్ – 36 సిక్స్‌లు.. (39 ఇన్నింగ్స్‌లు)

## అలాగైతే మోడలింగ్ పోటీలకు వెళ్లండి
### 'రోహిత్ ఊబకాయం' వ్యాఖ్యలపై గావస్కర్ చురకలు

భారత క్రికెట్ జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ ఊబకాయంపై కాంగ్రెస్ నేత షమా మొహమ్మద్ చేసిన పోస్టు పెద్ద దుమారమే రేపింది. కేంద్రంలోని అధికార భాజపా దీనిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. కాంగ్రెస్ పార్టీ కూడా ఆమెను మందలించింది. షమా మొహమ్మద్ చేసిన వ్యాఖ్యలతో పార్టీకి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేసింది. సర్వత్రా వ్యతిరేకత రావడంతో షమా తన సోషల్ మీడియా ఖాతా నుంచి ఆ పోస్టును తొలగించారు. అయితే, భారత క్రికెటర్లు సరిగ్గా ఆడకపోతే సద్విమర్శలు చేసే సునీల్ గావస్కర్ ఈ విషయంలో రోహిత్‌కు మద్దతు ఇస్తూ కీలక వ్యాఖ్యలు చేశాడు. క్రికెట్‌కు నాజూకైన ఆకృతి ఒక్కటే అవసరం లేదని, నాణ్యమైన ఆటతీరు కావాలన్నాడు. స్లిమ్‌గా ఉండేవాళ్లే కావాలనుకుంటే ఫ్యాషన్ షోలకు వెళ్లాలని విమర్శకులకు చురకలు అంటించాడు. "బ్యాటింగ్ చేయడం ముఖ్యం. క్రికెట్‌లో పరుగులు చేయడమే కీలకం. ఇతర అంశాలన్నీ తర్వాతే. నేను రన్నింగ్ రేస్‌లో రెండు రౌండ్లు కూడా పరిగెత్తలేను. అదే క్రీజ్‌లో పాతుకుపోయి బ్యాటింగ్ చేయమంటే రోజంతా ఆడతా. గతంలోనే నేనో మాట చెప్పా. మీకు నాజూగ్గా ఉండేవాళ్లే కావాలనుకుంటే మీరు (విమర్శకులను ఉద్దేశించి) మోడలింగ్ పోటీలకు వెళ్లండి. అక్కడ మీకు కావాల్సిన మోడల్స్‌ను ఎంపిక చేసుకోండి. అంతేకానీ, క్రికెట్‌లో ఇలాంటి విషయాలకు చోటే లేదు. ఆటను ఎంత బాగా ఆడగలరనేదే ముఖ్యం. గతంలో సర్ఫరాజ్ ఖాన్ గురించి కూడా ఇలాంటి వ్యాఖ్యలే వచ్చాయి. చాలాసార్లు కొందరితో మాటలు పడ్డాడు. కానీ, ఓ టెస్టులో భారత్ తరఫున 150ం పరుగుల ఇన్నింగ్స్‌ను ఆడాడు. వరుసగా హాఫ్ సెంచరీలూ బాదాడు. ఇక అతడితో సమస్య ఏముంటుంది? క్రికెట్‌లో బాడీ సైజ్‌తో అవసరం లేదని భావిస్తా. ఇక్కడ మానసికంగా ఎంత బలంగా ఉన్నామనేది ముఖ్యం" అని గావస్కర్ తెలిపాడు.

**గౌరవం ఇవ్వలేరా?...** భారత జట్టు సారథి రోహిత్ శర్మకు మాజీ క్రికెటర్ వెంకటేశ్ ప్రసాద్ మద్దతుగా నిలిచాడు. "కెప్టెన్‌గా రోహిత్ శర్మ ఎనిమిది నెలల కిందట టీ20 ప్రపంచ కప్ అందించిన సారథి. అలాంటి క్రికెటర్‌పై ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ మధ్యలో వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదు. బాడీ షేమింగ్ చేయడం దారుణం. ఇప్పటివరకు అతడు సాధించిన దానికైనా గౌరవం ఇవ్వాలి" అని వెంకటేశ్ ప్రసాద్ పోస్టు పెట్టాడు.





## సిరాజ్‌తో డేటింగ్ వార్తలు.. స్పందించిన మహిరా శర్మ



భారత క్రికెటర్, హైదరాబాదీ ప్లేయర్ మహ్మద్ సిరాజ్ ప్రేమ వార్తలు ఇటీవల సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. హిందీ బిగ్‌బాస్ ఫేమ్ మహిరా శర్మతో సిరాజ్ డేటింగ్‌లో ఉన్నాడంటూ కథనాలు వస్తున్నాయి. చాలా దగ్గరి సన్నిహితులు ఈ విషయాన్ని వెల్లడించారని పలు ఆంగ్ల సైట్లలో వచ్చింది. మహిరా చేసిన పోస్టుకు ఇన్‌స్టాగ్రామ్‌లో సిరాజ్ లైక్ కొట్టడంతో పాటు ఫాలో కావడం ఈ వార్తలకు మరింత బలం చేకూరినట్లు అందులో పేర్కొన్నాయి. ఈ ఊహాగానాలపై తాజాగా మహిరా శర్మ ఓ ఇంటర్వ్యూలో స్పష్టతనిచ్చారు. 'ఈ విషయంలో చెప్పడానికి ఏమీ లేదు.. నేను ఎవరితోనూ డేటింగ్‌లో లేను. అభిమానులు మనకు ఎవరితో అయినా సంబంధాలను పెట్టగలరు. నేను పనిచేసిన సహ నటులతో కూడా సంబంధాలు అంటగట్టారు. అటువంటి వాటిని నేను పెద్దగా పట్టించుకోను' అని పేర్కొన్నారు. ఈ ఊహాగానాలపై ఇప్పటికే ఆమె తల్లి సానియా శర్మ స్పందించారు. తన కుమార్తె సెలబ్రిటీ అయినందువల్ల ఎవరితో మాట్లాడినా ఇటువంటి వదంతులు పుడుతూనే ఉంటాయని.. వాటిని ఎవరూ నమ్మొద్దని కోరారు. మహిరా శర్మ 1997లో జమ్మూలో పుట్టింది. కొన్నాళ్లకు వారి కుటుంబం ముంబయికి షిఫ్ట్ అవడంతో అక్కడి బ్యాచులర్ ఆఫ్ ఆర్ట్స్‌లో డిగ్రీ పూర్తి చేసి.. మోడల్‌గా కెరీర్‌ను ప్రారంభించింది. హిందీ టీవీ సీరియల్స్, షోలతో బాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయం అయిన బిగ్‌బాస్ 13తో ఒక్కసారిగా ఫేమస్ అయిపోయింది. ఆ తర్వాత వెబ్‌సిరీసుల్లోనూ బిజీగా మారిపోయింది.



# మాధురిని రక్తంవచ్చేలా ముద్దుపెట్టిన హీరో


బాలీవుడ్ స్టార్ హీరోయిన్ మాధురి దీక్షిత్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. తన నటనతో 1980–90ల్లో బాలీవుడ్‌ని ఓ ఊపు ఊపేసింది. దాదాపు 70కి పైగా చిత్రాల్లో నటించిన ఈ ముద్దుగుమ్మ తన డ్యాన్స్‌తో పాటు న టనతో ప్రేక్షకుల్ని కట్టిపడేసింది. అయితే 'బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్'గా పేరు తెచ్చుకున్న ఈ ముద్దుగుమ్మ కెరీర్‌లో కూడా ఒక మరిచిపోలేని చేదు సంఘటన ఉంది. తన కెరీర్‌లో బిగినింగ్ టైంలో వినోద్ ఖన్నాతో చేసిన ఒక మూవీలో ఈ ఘటన జరిగింది. 1984లో "అబోధ్" సినిమాతో బాలీవుడ్‌లో అడుగుపెట్టింది మాధురి దీక్షిత్. తొలి సినిమాతోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ నటి. అయితే 1988లో బాలీవుడ్ సీనియర్ నటుడు వినోద్ ఖన్నా ప్రధాన పాత్రలో వచ్చిన చిత్రం దయావన్. 1987లో కమల్ హాసన్ నటించిన బ్లాక్ బస్టర్ చిత్రం నాయకన్ సినిమాకి ఇది రీమేక్‌గా తెరకెక్కింది. ఈ చిత్రంలో మాధూరి కథానాయికగా నటించగా.. ఫిరోజ్ ఖాన్ దర్శకత్వం వహించాడు. అయితే ఈ సినిమా షూటింగ్‌లో భాగంగా వినోద్ ఖాన్నా మాధూరి పెదవులు కొరకడం అప్పట్లో పెద్ద వివాదానికి దారి తీసింది. చిత్ర షూటింగ్‌లో భాగంగా.. ఆజ్ ఫిర్ తుమ్ పే ప్యార్ ఆయా హైపాట చిత్రీకరిస్తుండగా.. వినోద్ మాధురిని ముద్దు పెట్టుకోవాల్సి వచ్చింది. అయితే ఈ సీన్ కంప్లీట్ అయ్యి దర్శకుడు కట్ చెప్పిన అనంతరం కూడా వినోద్ మాధూరిని ముద్దు పెట్టుకోవడం ఆపకపోగా.. ఆమె పెదవి కొరకడంతో రక్తం కారి ఆమె ఏడ్చినట్లు నివేదికలు తెలిపాయి. దీంతో షూటింగ్ అనంతరం మాధురికి వినోద్ క్షమాపణలు చెప్పినట్లు సమాచారం.



## బిగ్‌బాస్9 సీజన్‌కు హోస్ట్‌గా విజయ్‌దేవరకొండ

బుల్లితెర రియాలిటీ షో బిగ్ బాస్ తెలుగుకి ప్రేక్షకులలో మంచి ఫాలోయింగ్ ఉన్న విషయం తెలిసిందే. ఇప్పటివరకు 8 సీజన్‌లు విజయవంతంగా కంప్లీట్ చేసుకున్న ఈ షో 9వ సీజన్‌కి సిద్ధమవుతుంది. ఇక 9వ సీజన్ మరింత రసవత్తరంగా ఉండబోతున్నట్లు తెలుస్తుంది. ఇదిలావుంటే కొత్త సీజన్‌కి కొత్త హోస్ట్ రాబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే వచ్చిన 8 సీజనలలో మొదటి సీజన్‌కి అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్ హోస్ట్ చేయగా ఆ తర్వాత వచ్చిన సెకండ్ సీజన్‌కి నాని వ్యాఖ్యతగా వ్యవహారించాడు. ఇక మూడవ సీజన్ నుంచి ఇప్పటివరకు సక్సెస్‌ఫుల్ హోస్ట్‌గా రాణిస్తున్నాడు కింగ్ నాగార్జున. అయితే తాజాగా వచ్చే కొత్త సీజన్‌కి టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ హోస్ట్‌గా చేయబోతున్నట్లు తెలుస్తుంది. దీపికి సంబంధించిన వార్తలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇక ఈ వార్త విన్న విజయ్ అభిమానులు సోషల్ మీడియాలో ట్రెండ్ చేయడం మొదలుపెట్టారు. కాగా ఇందుకు సంబంధించి బిగ్ బాస్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. విజయ్ సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం గౌతమ్ తిన్ననూరితో కింగ్‌డమ్ అనే సినిమాలో నటిస్తున్నాడు. ఈ సినిమాను సితార ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌పై సూర్య దేవర నాగవంశీ నిర్మిస్తుండగా.. అనిరుధ్ సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రం మే 30న ప్రేక్షకుల ముందుకు రానుంది.

## ఒకేసారి 500 మందితో హృతిక్, ఎన్‌టీఆర్ డ్యాన్స్





దేవరతో సాలిడ్ హిట్ అందుకున్న అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్ ప్రస్తుతం వార్ 2 సినిమాతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. వార్ సినిమాకు సీక్వెల్‌గా వస్తున్న ఈ చిత్రంలో హృతికి రోషన్ కథానాయకుడిగా నటిస్తుండగా.. తారక్ కీలక పాత్రలో మెరుస్తున్నాడు. ఆదిత్య చోప్రా ఈ సినిమాను నిర్మిస్తుండగా.. అయన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఒక క్రేజీ న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ సినిమాలో హృతిక్, ఎన్టీఆర్ మధ్య క్రేజీ డ్యాన్స్ సీక్వెన్స్ ఉండబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. తాజాగా సినిమాలోని పాట కోసమే ఏకంగా 500 మంది డ్యాన్స్?ర్లను రంగంలోకి దింపినట్లు వార్తలు వస్తున్నాయి. 500 మంది డ్యాన్సర్లతో హృతిక్, ఎన్టీఆర్ డ్యాన్స్ చేస్తుంటే థియేటర్‌లు ఏ రేంజ్‌లో ఊగిపోతాయో అని ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. హృతిక్, ఎన్టీఆర్ మధ్య వచ్చే ఈ డ్యాన్స్‌లో మునుపెన్నడూ చూడని విధంగా ఓ సరికొత్త గీతాన్ని తీర్చిదిద్దుతుంది చిత్రబృందం. యష్‌రాజ్ స్టూడియోలో ప్రస్తుతం ఈ డ్యాన్స్ షూటింగ్ జరుగుతున్నట్లు సమాచారం.

## ఆ ముద్దు జీవితాంతం గుర్తిండిపోతుంది : నాగచైతన్య

అక్కినేని మూడో వారసుడు నాగ చైతన్య ఈ మధ్య కాలంలో తెగ హాట్ టాపిక్ అవుతున్నాడు. పెళ్లిళు ,, సినిమాలతో చైతూ పేరు మారుమ్రోగిపోతుంది. ముందుగా చైతూ ఏ మాయ చేశావే సినిమా సమయంలో సమంతతో ప్రేమలో పడి ఆ తర్వాత పెళ్లి చేసుకున్నాడు. కొన్నాళ్లు మంచిగానే ఉన్న ఈ జంట 2021లో విడాకులు తీసుకున్నారు.వారి నిర్ణయం అందరిని ఆశ్చర్యపరచింది. అసలు ఎంతో అన్యోన్యంగా ఉండే ఈ జంట ఈ విడాకులు తీసుకోవడానికి గల కారణం ఏంటనేది ఇప్పటికీ ఎవరికి తెలియదు. ఇక సమంత నుండి విడిపోయిన తర్వాత కొన్నాళ్ల పాటు సింగిల్‌గా ఉన్న నాగ చైతన్య మరో టాలీవుడ్ నటి శోభిత ధూళిపాళ్లతో ప్రేమాయణం నడిపి ఆమెని పెళ్లి చేసుకున్నాడు. వీరి పెళ్లి అన్నపూర్ణ స్టూడియోలో అట్టహాసంగా జరిగింది. ఇక ఈ జంట కూడా అడపాదడపా తళుక్కున మెరుస్తూ అందరిని దృష్టిని ఆకర్షిస్తున్నారు. అయితే నాగ చైతన్యని రానా ఇంటర్వ్యూ చేసిన పాత వీడియో ఒకటి నెట్టింట తెగ హల్‌చల్ చేస్తుంది. ఇందులో రానా.. చైతూని తొలి ముద్దు అనుభవం గురించి అడగగా, తాను తొమ్మిదో తరగతిలోనే మొదటి ముద్ద ఇచ్చిన విషయాన్ని బయటపెట్టారు. అప్పుడు ఇచ్చిన ఆ ముద్దు నా జీవితమంతా పని చేసింది అంటూ నవ్వుతూ నాగ చైతన్య చెప్పుకు రావడం విశేషం. ఇక ఇదే సమయంలో ఓ అభిమాని తనతో ..సమంత కంటే మీరే తెల్లగా ఉన్నారని చెప్పిందట. ఇది తనకు జీవితాంతం గుర్తుండే జ్ఞాపకం అని కూడా చైతూ అన్నారు.



# 15 ఏళ్లలో ప్రేమ, పెళ్లి, విడాకులు

## సమంత సినీజీవితంలో ఎన్నో మలుపులు

టాలీవుడ్ అందాల ముద్దుగుమ్మ సమంత గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. స్టార్ హీరోయిన్‌గా ఓ రేంజ్‌లో పాపులారిటీ సంపాదించుకున్న ఈ భామ ఆ తర్వాత నాగ చైతన్యని ప్రేమించి పెళ్లి చేసుకుంది. సంసారం సజావుగా సాగుతున్న సమయంలో ఇద్దరి మధ్య మనస్పర్థలు వచ్చి అతని నుండి విడిపోయింది. ఇక ప్రస్తుతం సింగిల్‌గా ఉంటుంది. ఇక చైతూ నుండి విడిపోయిన తర్వాత సమంతకి మయోసైటిస్ అనే వ్యాధి బయటపడింది. చాలా రోజుల పాటు ఈ వ్యాధితో బాధపడ్డ సమంత సినిమాలకి కూడా బ్రేక్ ఇచ్చింది. అయితే చివరికి ఆ వ్యాధితో ధీటుగా ఎదుర్కొని మళ్లీ సినిమాలతో అలరించేందుకు సిద్ధమవుతుంది. అయితే సమంత సినిమాల్లోకి వచ్చి 15 ఏళ్లు పూర్తయ్యాయి. 2010లో విడుదలైన ఏ మాయ చేసావే సినిమా ద్వారా సమంత ఆరంగేట్రం చేసింది. ఈ మూవీ ఫిబ్రవరి 26,2010న విడుదలై పెద్ద విజయం సాధించింది. ఈ సినిమాలో సమంతతో చైతూ జంటగా నటించాడు. ఈ మూవీ సమయంలోనే వారిద్దరి మధ్య ప్రేమ పుట్టిందని టాక్. అయితే ఏ మాయ చేశావే సినిమా విడుదలై 15 ఏళ్లు కావడంతో, సమంత సినీ జర్నీ కూడా 15 ఏళ్లు పూర్తి అయింది. ఈ సినీ ప్రయాణంలో సమంత.. అల్లు అర్జున్, ఎన్టీఆర్, పవన్ , మహేష్, రామ్ చరణ్ లాంటి స్టార్ హీరోల సరసన నటించి అలరించిఆంది. తమిళంలో కూడా వరుస సినిమాలు చేసింది. చివరిగా సమంత తెలుగులో ఖుషి, తమిళంలో కాతువాక్కుల రెండు కాదల్ సినిమాల్లో నటించింది. ఈ సినిమాల తరువాత సమంత జీవితంలో అనేక సవాళ్లు ఎదురయ్యాయి. విడాకులు, మయోసైటిస్ వ్యాధి , తండ్రి చనిపోవడం ఇలా సమంతని అనేక సమస్యలు చాలా ఇబ్బంది పెట్టాయి. ఇప్పుడిప్పుడే వాటి నుండి బయటపడుతున్న సమంత.. మా ఇంటి బంగారం అనే తెలుగు సినిమా ద్వారా రీ ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమైంది. ఈ సినిమా ద్వారా నిర్మాతగా కూడా పరిచయం కానుంది. ఈ క్రమంలోనే సమంత సినీ రంగంలోకి వచ్చి 15 ఏళ్లు పూర్తి కావడంతో తన ఇన్ స్టాగ్రామ్ లో ఫోటోలను పంచుకుంటూ కృతజ్ఞతలు తెలిపింది. జీవితంలో ఎన్నో సవాళ్లని ఎదుర్కొన్న సమంత ఎంతో మంది మహిళలకు ఆదర్శంగా నిలుస్తోంది.



## వారంతా బ్యాడ్ డైరెక్టర్స్..

### నేను మార్పు తీసుకొద్దామనుకున్నా కానీ : ప్రశాంత్ నీల్

ఏ రంగంలోనైనా అడుగుపెట్టిన కొత్తలో ఆ ఇండస్ట్రీ రూపు రేఖలే మార్చేయాలని చాలామంది అనుకుంటుంటారు. అప్పటికే పని చేస్తున్న వారికంటే తామే ప్రతిభావంతులమని ఫీలవుతారు. కొంత అనుభవం వచ్చిన అనంతరం వాస్తవాన్ని గ్రహిస్తారు. చిత్ర పరిశ్రమలోకి వచ్చిన కొత్తలో తానూ ఇలాంటి ఆలోచనలతోనే ఉన్నట్టు ప్రముఖ దర్శకుడు ప్రశాంత్ నీల్ తెలిపారు. అక్కినేని అమలతో కలిసి పాల్గొన్న ఓ కార్యక్రమంలో కెరీర్ ప్రారంభ రోజులు గుర్తుచేసుకున్నారు. "సినిమా చూడడం తేలికైన వ్యవహారం. కానీ, తెరకెక్కించడం కష్టం. నా విషయానికొస్తే.. 2014లో నేను తీసిన తొలి చిత్రం 'ఉగ్రం'. దాని షూటింగ్ ప్రారంభంకాక ముందు.. 'ఇప్పటి వరకూ సినిమాలు తెరకెక్కించిన వారంతా బ్యాడ్ డైరెక్టర్స్ (నవ్వుతూ). ఇండస్ట్రీలో మనమే మార్పు తీసుకురావాలి' అని అనుకునేవాడిని. కానీ, మూవీ మేకింగ్ ఎంత కష్టమో కొంత భాగం చిత్రీకరణ పూర్తయ్యాక అర్థమైంది. ఈ సినిమా 10 మంది చూసినా చాలు అని అనిపించింది. ఫిల్మ్ మేకింగ్ టెన్నిస్‌లాంటిది కాదు క్రికెట్‌లాంటిది. బృందంతో కలిసి పని చేయాలి. టీమ్ వర్క్ ఉంటేనే మంచి విజయం అందుకుంటామనే విషయాన్ని త్వరగానే గ్రహించా" అని తెలిపారు.

## 'సంక్రాంతికి వస్తున్నాం' మరో రికార్డు



వెంకటేశ్– అనిల్ రావిపూడి కాంబోలో వచ్చిన 'సంక్రాంతికి వస్తున్నాం' ప్రీ బుకింగ్స్ నుంచే రికార్డులు సృష్టించడం మొదలుపెట్టింది. విడుదలయ్యాక కూడా జోరు కొనసాగిస్తూ ముందుకుసాగుతోంది. తాజాగా ఈ చిత్రం మరో ఘనత సాధించింది. ఏకంగా 92 సెంటర్‌లలో 50 రోజులు పూర్తి చేసుకుంది. ఈ విషయాన్ని తెలుపుతూ టీమ్ పోస్ట్ పెట్టింది. రెండు వారాల పాటు థియేటర్‌లో కొనసాగడమే కష్టంగా ఉన్న ఈ రోజుల్లో సంక్రాంతికి వస్తున్నాం 92 సెంటర్లలో 50 రోజులు పూర్తి చేసుకుంది. చిన్న సినిమాలకు అసాధ్యం అనుకున్న అంచనాలను అలవోకగా అందుకుంది. సినిమాపై వెంకటేశ్, అనిల్‌లకు ఉన్న నమ్మకమే దీన్ని ఇంత పెద్ద హిట్ చేసిందని టీమ్ పేర్కొంది. ఇక ఈ చిత్రం ఇప్పటివరకూ రూ.300 కోట్లకు పైగా వసూళ్లు తన ఖాతాలో వేసుకున్నట్లు చిత్రబృందం తెలిపింది. వెంకటేశ్, అనిల్ రావిపూడి కెరీర్‌లోనే ఇది బిగ్గెస్ట్ హిట్ అని వెల్లడించింది. తాజాగా డిజిటల్ ప్రేక్షకులకు అందుబాటులోకి వచ్చిన ఈ చిత్రం ఓటీటీలోనూ మంచి స్పందన సొంతం చేసుకుంటోంది. జీ5లో టాప్‌లో కొనసాగుతోంది. విడుదలైన 12 గంటల్లోనే దీన్ని 13 లక్షల మంది వీక్షించారని సంస్థ తెలిపింది. గతంలో విడుదలైన ఆర్ఆర్ఆర్, హనుమాన్ చిత్రాల రికార్డులను ఇది బీట్ చేసిందని పేర్కొంది.



## నేను ఆ 'సీత'గానే మిగిలిపోవాలి..

### 'రామాయణ'లో ఆఫర్‌పై అలనాటి నటి

రామానంద్ సాగర్ రూపొందించిన 'రామాయణ్' సీరియల్‌లో సీతగా నటించి, ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నారు అలనాటి నటి దీపికా చిఖాలియా. రామాయణానికి సంబంధించిన ఏ ప్రాజెక్ట్ వచ్చినా ఈ సీరియల్‌లో వారు కచ్చితంగా గుర్తొస్తారు. త్వరలోనే బాలీవుడ్‌లో భారీస్థాయిలో 'రామాయణ' అనే సినిమా రానున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో పాత్ర అవకాశంపై తాజాగా దీపికా మాట్లాడుతూ తనకు ఆసక్తి లేదని తెలిపారు. అలాగే ఆసక్తి చూపకపోవడానికి గల కారణాన్ని వివరించారు. "రామాయణ్' తర్వాత అదే కాన్సెప్ట్‌తో తెరకెక్కిన కొన్ని సీరియల్స్‌లో కౌసల్య పాత్ర కోసం మేకర్స్ నన్ను సంప్రదించారు. అంగీకరించాలో, లేదో తెలియక గందరగోళానికి గురయ్యాను. అప్పుడు నా సోదరుడు ఓ మాట చెప్పాడు. 'నిన్ను అందరూ సీతగా గుర్తుంచుకున్నారు. నువ్వు సీతగానే మిగిలిపోవాలి' అన్నాడు. ఆ మాటలు నా మనసును హత్తుకున్నాయి. 'రామాయణ్' సీరియల్ తర్వాత వచ్చినవి ఏవీ ఆ స్థాయిలో గుర్తింపు పొందలేదు. నేను కూడా నా ఇమేజ్‌ను అలాగే కొనసాగించాలని నిర్ణయించుకున్నాను" అని చెప్పారు. "దేవతలకు సంబంధించిన పాత్రలు పోషించినప్పుడు ప్రేక్షకులు మనల్ని కూడా దేవతలుగానే గుర్తుంచుకుంటారు. అందుకే వారి మనసుల్లో నేను ఇప్పటికీ సీతగానే నిలిచిపోయాను. అలాంటప్పుడు ఆ గుర్తింపును కాపాడుకోవాల్సిన బాధ్యత నాపై ఉంది. 35 ఏళ్లుగా అవకాశాల విషయంలో జాగ్రత్తగా ఉంటున్నా. ఇప్పుడు భారీ ప్రాజెక్ట్‌లో అవకాశం వస్తే మరో గుర్తింపు కోసం ఎందుకు ప్రయత్నిస్తాను?. ఇటీవల రెండు భారీ ఆఫర్లు తిరస్కరించాను. ఎప్పటికీ 'రామాయణ్' సీతగానే ఉంటాను. ఆ సీతగానే మిగిలిపోవాలి" అని చెప్పారు. నితేశ్ తివారీ దర్శకత్వంలో బాలీవుడ్ అగ్ర నిర్మాతలతో కలిసి అల్లు అరవింద్ ప్రతిష్ఠాత్మకంగా 'రామాయణ'ను తెరకెక్కిస్తున్నారు. ఇందులో రాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి కనిపించనున్నారు. రావణాసురుడి పాత్రలో యశ్ నటించనున్నారు. హనుమంతుడి పాత్రలో సన్నీ దేవోల్, కైకేయిగా లారాదత్తా, శూర్పణఖగా రకుల్‌ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు తెలుస్తోంది.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463